
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20 రాజన్న సిరిసిల్ల

మంగళవారం | 1-8-2017

- కన్నీరుమున్నీరయిన బాధితులు, కుటుంబ సభ్యులు
- చలించి కంటతడిపెట్టిన మీరాకుమార్
- బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం
- అనుమతి నిరాకరణతో సిరిసిల్ల బహిరంగ సభ రద్దు
- కరీంనగర్ టు జిల్లెల్ల ఉత్కంఠ పరిణామాలు
- ముగ్గురు ఎస్పీల సారథ్యంలో వందలాది మంది పోలీసుల బందోబస్తు



బాధితులను పరామర్శించేందుకు కారాగారంలోనికి వెళుతున్న మీరాకుమార్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



జైలు వద్దకు తరలివస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు



బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న మీరాకుమార్

ఉద్వేగం.. ఉత్కంఠ

నేరెళ్ల, జిల్లెల్ల బాధితులకు మద్దతుగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో సిరిసిల్ల కార్యక్రమం ఉద్వేగం, ఉత్కంఠ మధ్య కొనసాగింది.. సిరిసిల్లలో బహిరంగసభ కోసం చేసుకున్న దరఖాస్తును కలెక్టర్ తిరస్కరించారు.. దీంతో కాంగ్రెస్ నేతలు హైకోర్టును ఆశ్రయించారు.. మధ్యాహ్నం 12.40 గంటల సమయంలో లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్, టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కరీంనగర్ జైలులో ఉన్న బాధితులను పరామర్శించారు.. అక్కడి నుంచి డీసీసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.. ఇదే సమయంలో సభకు అనుమతిని నిరాకరిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. అయినా మీరాకుమార్, కాంగ్రెస్ నేతలు నేరెళ్లకు పయనమయ్యారు.. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు.. ఈ సందర్భంగా వారు తమ బాధలు చెప్పుతూ కన్నీరుమున్నీరయ్యారు.. వారిని చూసి మీరాకుమార్ కంటతడిపెట్టుకున్నారు.. బాధితులకు అండగా ఉంటామని అన్నారు..

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

8లో

నేరెళ్ల దాడిని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తా..

- బాధితుల గొంతుకలమవుతాం
- లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్

దృశ్యాలు మధ్యపేజీల్లో



కేసీఆర్ బంధువుల చేతిలో ఇసుక మాఫియా

టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి




సంఘటనా స్థలంలో మృతదేహాలు

కబలించిన అతివేగం..

- రెండు ద్విచక్ర వాహనాలు ఢీ..
- మూడు నిండుప్రాణాలు బలి
- మరో యువకుడికి తీవ్ర గాయాలు



బూర శ్రీనివాస్(ఫైల్)



నరేష్(ఫైల్)

అతివేగం మూడు నిండు ప్రాణాలను బలిగొన్నది. కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాల్సిన సమయంలో ఆ యువకులు తిరిగిరాని లోకాలకు వెళ్లారు. బోయినపల్లి మండలం వరదవెల్లి పునరావాస కాలనీ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.. మరో యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

◆ బోయినపల్లి 7

ఆత్మీయతను పెంచే తల్లిపాలు..

- నవజాత శిశువులకు ముర్రుపాలు శ్రేష్ఠం
- నేటినుంచి తల్లిపాల వారోత్సవాలు

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల 9

జియో ట్యాగింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

- గ్రీన్ బ్రిగేడియర్లను కీలకం చేయాలి
- కలెక్టర్ కృష్ణభాస్కర్

9

మరిన్ని కోర్సులకు కౌన్సెలింగ్ అవకాశం కల్పించాలి

- 6 వరకు సర్టిఫికెట్ల పరిశీలన
- 1 నుంచి ఎంకాం వెబ్ ఆప్షన్స్
- పీజీసెట్ కౌన్సెలింగ్ క్యాంప్ ఇన్‌చార్జి డాక్టర్ వరప్రసాద్



ఇంటర్వ్యూ

శాతవాహన యూనివర్సిటీ: 'శాతవాహన యూనివర్సిటీకి పీజీ సెట్ నిర్వహణ లేకపోయినప్పటికీ ఈ సారి మొదటి సారిగా కౌన్సెలింగ్ కేంద్రాన్ని యూనివర్సిటీలో ఏర్పాటు చేయడం సంతోషకరం. గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో ఇప్పటి వరకు శాతవాహన యూనివర్సిటీ సొంతగా పీజీ సెట్, కౌన్సెలింగ్ నిర్వహించలేదు. 2017-18 విద్యాసంవత్సరానికి కొన్ని కోర్సులకు కౌన్సెలింగ్ నిర్వహించుకునేందుకు యూనివర్సిటీలో ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం కొన్ని కోర్సులకు మాత్రమే అవ కాశం ఇచ్చారు. యూనివర్సిటీలో ఉన్న ఎకానామిక్స్ తెలుగు, ఇంగ్లీష్, సోషియాలజీ, లాంటి కోర్సులకు సంబంధించి కరీంనగర్‌లో కౌన్సెలింగ్ కేంద్రం లేదు. వాటికి కూడా ఎస్‌యూలో అవకాశం ఇస్తే బాగుంటుంది' అని కౌన్సెలింగ్ క్యాంప్ ఇన్‌చార్జి, ఎకానామి క్స్ విభాగాధిపతి డాక్టర్ వరప్రసాద్ అన్నారు. ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వివరించారు.

ఆంధ్రజ్యోతి: యూనివర్సిటీలో ఎన్ని కోర్సులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు?

వరప్రసాద్: ఈ విద్యా సంవత్సరంలో శాతవాహన యూనివర్సిటీలో ఆరు కోర్సులకు ఎంకాం, ఎమ్మెస్సీ (మ్యాథ్స్, కెమిస్ట్రీ కంప్యూటర్ సైన్స్, బాటనీ,జువాలజీ)లకు మాత్రమే కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం. ఉమ్మడి జిల్లాకు చెందిన విద్యార్థులకు ఇది మంచి అవకాశం.

ఆంధ్రజ్యోతి: రోజుకు ఎంతమంది హాజరవుతున్నారు?

వరప్రసాద్: రోజుకు ఇంతమంది అని ఏమీ లేదు. ఉదయం 9 గంటల నుంచి నిర్వహించే కౌన్సెలింగ్‌కు ఎంతమంది వచ్చినా వారందరి సర్టిఫికెట్లు పరిశీలించాల్సిందే. మొదటి రోజు 450, రెండో రోజు 650 మంది ఇలా వస్తున్నారు. రాత్రి ఏడు గంటల వరకు కూడా సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుంది. పది మంది వరకు సిబ్బంది విధుల్లో ఉంటున్నారు.

ఆంధ్రజ్యోతి: వీరికి సీట్లు ఎప్పుడు కేటాయిస్తారు?

వరప్రసాద్: జూలై 28 నుంచి అగస్టు 6వ తేదీ వరకు యూనివర్సిటీలో కౌన్సెలింగ్ జరుగుతుంది. అప్పటి వరకు ఎంత మంది సబ్జెక్టుపరంగా వస్తే అంత మందికి కౌన్సెలింగ్ నిర్వహించాల్సిందే. ఎంకాం అభ్యర్థులు ఆగస్టు 1 నుంచి వెబ్ ఆప్షన్ల ద్వారా సీట్లను ఎంపిక చేసుకుంటారు. కౌన్సెలింగ్ పూర్తయిన వారు వెంటనే వెబ్ ఆప్షన్లు ఇచ్చుకుంటారు. వారి మార్కులను బట్టి వారికి కాకతీయ యూనివర్సిటీ అధికారులు సీట్లను కేటాయిస్తారు.

ఆంధ్రజ్యోతి: యూనివర్సిటీలో మీరు నిర్వహించే బాధ్యతలు ఏమిటి?

వరప్రసాద్: యూనివర్సిటీలో నిర్వహించే కౌన్సెలింగ్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకొనే విద్యార్థుల సర్టిఫికెట్లు పరిశీలిస్తాం. మిగతాదంతా కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉంటుంది. ఇక్కడ జరిగినదంతా కాకతీయ యూనివర్సిటీకి నివేదిస్తాం. దాని ద్వారా వారు నిర్ణాయాలు తీసుకుంటారు. కళాశాలల ఎంపిక విద్యార్థులదైతే, సీట్ల కేటాయింపు కేయూ అధికారులు నిర్ణయిస్తారు.

టెక్నాలజీ

వైవిధ్యం జీమెయిల్ ఆప్షన్లు..




- అవగాహన ఉంటే... హ్యాకింగ్‌కు చెక్
- మెళకువలు పాటిస్తే జీమెయిల్ మరింత సురక్షితం

కోరుట్ల: రోజురోజుకు పెరిగిపోతున్న సాంకేతికత కొత్త మార్పులను తెచ్చిపెడుతోంది. ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ మెయిల్స్ వాడకం ఎక్కువైపోంది. ఆఫీసులు, వ్యక్తిగతంగా అని లేకుండా... అన్ని రకాల పనులను జీమెయిల్ ద్వారా చేస్తున్నారు. పాస్‌వర్డ్ ప్రొటెక్షన్‌తో పనిచేసే జీమెయిల్ అకౌంట్‌ను ఇప్పటి వరకు కొంతమంది వినియోగదారులకుఅవగాహన లేకపోవడంతో కొంత మేర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో హ్యాకర్లు ఎప్పటికప్పుడు జీమెయిల్‌ను హ్యాక్ చేస్తున్నారు. అయి తే మెళకువలు పాటిస్తే జీమెయిల్‌ను మరింత సురక్షి తంగా వినియోగించవచ్చు.జీమెయిల్‌లో కొత్తగా వచ్చి న ఆప్షన్లపై 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం..

పాస్‌వర్డ్ ఎంతో కీలకం...

ప్రతీ జీమెయిల్‌కు ఒక్కో పాస్‌వర్డ్ పెట్టుకోవాలి. ఏ ఒక్క రెండు జీమెయిల్ అకౌంట్లను ఒకే మాదిరి పాస్‌



వర్డ్‌లతో వినియోగించడం అసాధ్యం. అంటే ఒక అకౌంట్‌కు ఒక పాస్ట్‌వర్డ్ ఉంటుంది. కొందరు జీమెయిల్‌కు క్లిష్టమైన, మరికొందరు సులభమైన, ఇంకొందరు తమ సెల్‌ఫోన్ నంబర్లను పాస్‌వర్డ్‌లుగా సెట్ చేస్తుంటారు. ఇందులో అధిక మొత్తంలో హ్యాకింగ్ కు గురయ్యేవి సెల్‌ఫోన్ నంబర్లతో కూడిన జీమెయిల్ అకౌంట్లు మాత్రమే. పాస్‌వర్డ్‌లను కొంతమేర క్లిష్టమైన విగా ఎంపిక చేసుకోవాలి. ఎంత పెద్ద, క్లిష్టమైన పాస్‌వర్డ్‌లను సెట్ చేసుకున్నప్పటికీ హ్యాకర్లు కొత్తదా రులు వెతుక్కుంటూ మరీ హ్యాకింగ్‌కు పాల్పడు తున్నా రు. అయితే కొన్ని రకాల జీమెయిల్ ఎక్స్‌టెన్షన్ సెట్టింగులు మీ మెయిల్‌కు పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తాయి. వాటిపై కొంతమేర అవగాహన కలిగి ఉంటే చాలు. మీ మెయిల్ భద్రంగా ఉన్నట్లే.

మీ అకౌంట్‌ను ఎవరైనా లాగిన్ చేస్తున్నారా..?

ప్రస్తుత రోజుల్లో ఒకరి మెయిల్స్‌ను మరొకరు వినియోగిస్తుండడం సర్వసాధారణమైంది. ఇలాంటి సందర్భాల్లోనే జీమెయిల్ అకౌంట్లు తరచూ హ్యాకింగ్‌కు గురవుతుంటాయి. కాగా కొన్ని ఆప్షన్లను సెట్ చేసుకుంటే ఇలాంటి హ్యాకింగ్‌లకు గురికాకుండా బయటపడవచ్చు. మీ జీమెయిల్ అకౌంట్‌లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు లాగిన్ అవ్వడానికి ప్రయత్నిస్తే మీ సెల్ నంబర్‌కు అలర్ట్ వచ్చే విధంగా సెట్ చేసుకోవచ్చు. దీంతోపాటు మన జీమెయిల్ అకౌంట్‌కు మెసేజ్ సైతంవస్తుంది. ఇందుకు జీమెయిల్‌లోని 'పాస్‌వర్డ్ అలర్ట్' ఎక్స్‌టెన్షన్‌ను ఆన్ చేసుకుంటే సరిపో తుంది. జీమెయిల్ అకౌంట్ లాగిన్ అయిన తరువాత కుడివైపున కనిపించే సెట్టింగ్ ఆప్షన్‌లో ఈ 'పాస్‌వర్డ్ అలర్ట్'ను మనం సెట్ చేసుకోవచ్చు. దీని ద్వారా మన వ్యక్తిగత జీమెయిల్ అకౌంట్ కొంతమేర సురక్షితంగా ఉంటుంది.



పంపిన మెయిల్స్‌కు పాస్‌వర్డ్ సెట్ చేయండి...

సాధారణంగా మనం నిత్యం ఎన్నో మెయిల్స్ చేస్తుంటారు. అందులో ముఖ్యమైనవి కూడా ఉంటాయి. అంటే మనం పంపించిన వ్యక్తులు కాకుండా ఇతరులు చూడకూడనివి ఉంటాయి. అలాంటి మెయిల్స్ పంపే ముందు పాస్‌వర్డ్ సెట్ చేస్తే... కేవలం మనం పంపించిన వ్యక్తి మాత్రమే ఆ మెయిల్‌ను చూసుకోవచ్చు. ఇందుకు జీమెయిల్‌లోని 'సెక్యూర్ జీమెయిల్' ఆప్షన్ పని చేస్తుం. ఈ ఆప్షన్ పొందడానికి బ్రౌజర్‌లో ఇన్ స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇన్‌స్టాల్ అయిన తరు వాత కంపోజ్ బటన్ పక్కన ఒక తాళం గుర్తుతో మరో బటన్ యాడ్ అయినట్లు కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేస్తే ఎన్‌క్రిప్ట్ చేసి మెయిల్‌ను పంపేఅవకాశముంది. పంపే ముందే దానికి పాస్‌వర్డ్ సెట్ చేసి పంపిస్తాము. అవతలి వ్యక్తి ఆ పాస్‌వర్డ్‌ను చెప్పితే అక్కడి కేవలం ఆ వ్యక్తి మాత్రమే మెయిల్‌ను ఓపెన్ చేసుకునే అవకాశముంది. దీంతో ఇతరులు ఆ మెయిల్స్‌ను చూసే అవకాశం లేకుండా ఉంటుంది.

మీరు మెయిల్ చూశారా..? లేదా ..?

మీకు వచ్చిన మెయిల్స్‌ను మీరు ఎప్పుడు చూశారు..? అనే విషయాన్ని దాన్ని పంపించిన వారు తెలుసుకోవచ్చు. వాళ్ల మెయిల్ ఐడీలకు ట్రాకర్‌ను జోడించుకుంటే ఇది సులభమవుతుంది. అంటే మెయిల్‌లను ఓపెన్ చేయగానేదాన్ని పంపిన వారికి ఆటోమెటిక్‌గా సందేశం వెలుతుంది. మొబైల్స్‌లో మెసేజ్ పంపితే ఎలా డెలివరీ ఆప్షన్ చూపిస్తుం దో.. అదే మాదిరిగా మెయిల్ ట్రాకర్ ద్వారా ఇక్కడ చూపిస్తుంది. ఇందుకు మెయిల్ సెట్టింగ్స్ లోని 'అగ్లి ఈ మెయిల్' ఎక్స్‌టెన్షన్‌ను సెట్ చేసుకుంటే సరిపోతుంది.

వెబ్‌సైట్లను నమ్మొచ్చా లేదా..?

నిత్యం వినియోగించే జీమెయిల్‌కు వందల రకాలకు చెందిన మెయిల్స్ వస్తుంటాయి. అయితే ఇందులో కొన్ని థర్డ్‌పార్టీకి చెందిన మెయిల్స్ ఉంటాయి. మరి కొన్ని హ్యాకర్లు పంపించే మెయిల్స్ ఉంటాయి. ఇందులో కొన్ని మెయిల్స్‌ను క్లిక్ చేస్తే హ్యాకింగ్‌కు గురయ్యే అవకాశాలున్నాయి. మరి అలాంటి మెసేజ్‌లను గుర్తు పట్టడానికి జీమెయిల్‌లో ఒక ప్రత్యేక ఆప్షన్ ఉంటుంది. 'వెబ్ ఆఫ్ ట్రస్ట్' అనే ఆప్షన్ ద్వారా వచ్చే మెయిల్స్‌లో వెబ్‌సైట్‌లను ఫిల్టర్ చేస్తుంది. ఒక్కో మెయిల్‌కు ఒక్కో రేటింగ్ చూపిస్తుంది. ఎక్కువ మొత్తంలో రేటింగ్ వచ్చిన మెయిల్స్ సురక్షితమైనవి, తక్కువ రేటింగ్ వచ్చిన మెయిల్స్ అంత సురక్షితం కానివని అర్థం. ఈ ఆప్షన్ ద్వారా ఇతర మెయిల్స్ జోలికి వెళ్లకుండా జాగ్రత్త పడవచ్చు.

మెయిల్స్‌ను ఫిల్టర్ చేస్తుంది...

ఓపెన్ చేయకుండానే మెయిల్స్ ఎక్కడి నుంచి వచ్చాయో 'జీమెయిల్ సెండర్ ఐకాన్స్' అను ఎక్స్‌టెన్షన్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చు. దీన్ని ఇన్‌స్టాల్ చేసుకున్న తరువాత మీ ఖాతాలోని ప్రతీ మెయిల్ ముందు సంబంధించిన థంబ్‌మెయిల్‌ను డిస్‌ప్లే చేసుకుంటుంది. థంబ్‌మెయిల్‌లో అది ఏ రకమైన మెసేజో ఇట్టే అర్థమైపోతుంది.



మెసేజ్‌లను ఫిల్టర్ చేస్తున్న ఆప్షన్

కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు

మల్యాల:

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకు ఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4)ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6)మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటిగంట 30 నిమిములల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం



4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన, ధర్మధర్శనం.
9)సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసందానం.
10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం, కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

ఉద్యోగులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

● ఎండీ అబూబాకర్,
ఉద్యోగుల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి, జగిత్యాల

జగిత్యాల టౌన్ : ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. ఇలాంటి బోర్డు ఉంటే ఉద్యోగులు నెలవారీ కొంత సొమ్ము దానిలో పొదుపు చేసుకుని ఎప్పుడు అవసరమైతే అప్పుడు సులువుగా తీసుకుని వాడటానికి వీలుంటుంది. ప్రస్తుతం ఉద్యోగుల సంక్షేమ నిధి ఉన్నా దాని నుంచి ఉద్యోగులకు రుణాలు చాలా స్వల్ప మొత్తాలు కొందరికి మాత్రమే లభిస్తున్నాయి. నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి. ఆదాయపు పన్ను పరిమితి పెంచాలి. జిల్లా కేంద్రంలో, మండల కేంద్రాల్లో అద్దె భత్యం 20 శాతం ఇవ్వాలి.



ఉద్యోగి వాయిస్

కలెక్టరేట్‌లో నిరసనలు..

● పావలా వడ్డీ రుణాలపై మహిళలు
● మూడెకరాల భూమి పథకంపై దళితులు
● సమస్యలు పరిష్కరించాలని దివ్యాంగులు


కలెక్టరేట్‌లో ఆందోళన చేస్తున్న మహిళలు


కలెక్టరేట్‌లో నిరసన తెలుపుతున్న ధర్మారం గ్రామస్థులు


కలెక్టరేట్‌లో ఆందోళన చేస్తున్న దివ్యాంగులు

సిరిసిల్ల రూరల్ : కలెక్టరేట్‌లో పలు సమస్యలు పరిష్కరించాలంటూ పలువురు ఆందోళన చేపట్టి నిరసనలు వ్యక్తం చేశారు. పావలా వడ్డీ రుణాలను అందించాలని మహిళలు ఆందోళన చేపట్టగా ధర్మారం గ్రామంలో దళితులకు అందించే మూడు ఎకరాల భూమి పథకంలో అవకతవకలు జరిగాయంటూ గ్రామస్థులు ఆందోళన చేయగా దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలంటూ స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని గణేష్‌నగర్ ప్రాంతంలోని న్యూ మార్గదర్శి, మార్గదర్శి స్లమ్ సమాఖ్యలో ఉన్న మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలను మంజూరు కాలేదంటూ స్వశక్తి సంఘాలకు చెందిన మహిళలు సోమవారం జిల్లా కలెక్టరేట్‌కు తరలివచ్చారు. పట్టణంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున కలెక్టరేట్‌లోని ప్రధాన ద్వారం వద్ద ఆందోళన చేపట్టి పావలా వడ్డీరుణాలను అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలగాని సువర్ణ, బాసని అంబవ్వ, కోడం అరుణ, వడ్డెపల్లి కవిత, వడ్డెపల్లి జ్యోతి, కోడం పల్లవి, అరుకాల లత, కోడం లావణ్య, మహేశ్వరి, ఈగ రేఖ, తదితరులు ఉన్నారు.

మూడెకరాల భూమి పథకంలో అవకతవకలు..

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ప్రభుత్వం అందించే మూడు ఎకరాల భూమి పథకంలో అవకతవకలు జరిగాయని దీనిపై గ్రామంలో విచారణ చేపట్టాలని గ్రామస్థులు జిల్లా కలెక్టరేట్‌కు తరలివచ్చి ఆందోళన చేపట్టారు గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న మూడు ఎకరాల భూపంపిణీ పథకంలో లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని అన్నారు. భూములు ఉన్న వారినే ఈ పథకంలో ఎంపిక చేయడం వల్ల భూములు లేని నిరుపేద దళిత కుటుంబాలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు కూడా అక్రమార్కులకు సహకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న నిర్వాసితులు ప్రభుత్వం అందించే నష్టపరిహారం తీసుకున్న వారిని ఈ పథకం కింద ఎంపిక చేశారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారిని కూడా ఎంపిక చేశారు. ఒకే కుటుంబంలో ఉన్న ముగ్గురికి 9 ఎకరాలు అందించేందుకు సిద్ధం చేశారు. సిరిసిల్లలో స్థిరాస్థులు ఉన్న ధనవంతులను సైతం ఈ పథకంలో అర్హులుగా ఎంపిక చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి అర్హులైన దళితులకు భూములను అందించి న్యాయం చేయాలని గ్రామస్థులు జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ భూముల ఎంపిక ప్రక్రియను పునఃపరిశీలించాలని కలెక్టర్ ఆర్డీవోను ఆదేశించారు.

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి

జిల్లాలోని దివ్యాంగుల సమస్యలను అధికారులు సకాలంలో పరిష్కరించి న్యాయం చేయాలని జిల్లా స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.

సిరిసిల్ల పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పీడబ్ల్యూడీ కో ఆర్డినేటర్‌గా పని చేస్తున్న జక్కని రమేష్ అనే దివ్యాంగుడికి అందించాల్సిన వేతనాలను మంజూరు చేయడంతో పాటు అతన్ని అదే ఉద్యోగంలో కొనసాగించాలని జిల్లా అధ్యక్షుడు బియ్యాంకార్ శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించి కోరారు. జిల్లాలో ఉన్న దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారికి న్యాయం చేయాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ యశ్వంత్, తడుక శ్రీనివాస్, కుసుమ విష్ణుప్రసాద్, తదితరులు ఉన్నారు.

యువకుడి మృతితో రగుడులో విషాదం

సిరిసిల్ల రూరల్ : బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామ శివారులో సోమవారం సాయంత్రం రెండు బైకులు ఢీకొట్టుకున్న ఘటనలో రగుడు గ్రామానికి చెందిన భూర శ్రీనివాస్ (23) మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన భూర ఎల్లయ్య సారవ్వల దంపతులకు ముగ్గురు ఆడపిల్లలతో పాటు కొడుకు శ్రీనివాస్ ఒక్కడే ఉన్నాడు. ఇంటర్ పూర్తి చేసిన శ్రీనివాస్ కుటుంబ పోషణ కోసం 12 సంవత్సరాల పాటు దుబాయ్ దేశానికి వలస వెళ్లాడు. దుబాయ్‌లో పని చేసిన డబ్బులతోనే అక్క, చెల్లెళ్ల వివాహాలు చేశాడు. రెండు సంవత్సరాల క్రితం స్వగ్రామానికి వచ్చిన శ్రీనివాస్ గ్రామంలోనే ఉంటూ ఓ ప్రైవేటు పొల్యూషన్ వాహనంలో పని చేస్తూ కుటుంబానికి ఆసరగా ఉన్నాడు. సోమవారం బోయినపల్లి మండలం రాజన్నపేటలో ఉన్న దుబాయ్ స్నేహితుడిని కలిసేందుకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వరదవెల్లి వద్ద ఎదురుగా వస్తున్న ద్వి చక్రవాహనం వేగంగా ఢీ కొట్టడంతో శ్రీనివాస్ రోడ్డుపై పడి పక్కనే ఉన్న పొలంలో పడి పోయాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలియడంతో కుటుంబీకులతో పాటు బంధువుల, స్నేహితులు సిరిసిల్ల జిల్లా ఆసుపత్రికి తరలివచ్చి శ్రీనివాస్ మృతదేహాన్ని చూసి రోదించారు


మృతి చెందిన శ్రీనివాస్, ఇన్‌సెట్లో శ్రీనివాస్ (ఫైల్)

తెలంగాణ కేసీఆర్ జాగీరు కాదు...

● టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


మాట్లాడుతున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డి

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : తెలంగాణ ఇసుక మాఫియా కొనసాగుతోందని, కాంట్రాక్టును కేసీఆర్ తన బంధువులకే అప్పగించాడని, రైతులను దళితులను దగా చేస్తున్నారని తెలంగాణ కేసీఆర్ జాగీరు కాదని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లాలోని నేరేళ్ల, జిల్లెల్ల గ్రామాల్లో పోలీస్ చర్యకు గురైన బాధిత కుటుంబాలను పార్లమెంట్ మాజీ స్పీకర్ మీరాకుమార్‌తో కలిసి పరామర్శించారు. 2019లో కేసీఆర్, కేటీఆర్ కుటంఉభాన్ని ఇంటికి పంపించాలని ఈ సంఘటనలు మర్చిపోవద్దని అన్నారు. నేరేళ్లలో అక్రమంగా అరెస్ట్ చేసి చిత్రహింసలకు గురి చేసిన వారిపై జ్యుడీషియల్ విచారణ జరపాలని అన్నారు. కేసీఆర్ బంధువుల చేతిలోనే ఇసుక మాఫియా ఉందని అన్నారు. అధికారం చేతిలో ఉందని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కాంగ్రెస్ ఊరుకోదని ఇంటికి పంపిస్తోందని అన్నారు. ఇసుక రవాణా చేస్తున్నది తన బంధువు సంతోష్‌రావు గోల్డ్‌మైన్ సంస్థ కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన మీరాకుమార్ పరామర్శకు వస్తే అడ్డుకోవడంపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని నేరేళ్ల ఘటనకు బాధ్యులైన పోలీసులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, సస్పెండ్ చేయాలని అన్నారు. గ్రామస్థులు చనిపోతున్నా పరామర్శించే తీరిక కేటీఆర్‌కు లేదని, ట్విట్టర్‌లో ట్వీట్ చేయడం మాత్రమే వస్తుందని అన్నారు. శాసనాసభ పక్ష నేత జానారెడ్డి మాట్లాడుతూ రాజ్యపాలనకు ప్రజాకంఠకుడైతే తొలగించకతప్పదని ఇప్పుడు కేసీఆర్ కూడా అలాగే మారాడని రాబోయే ఎన్నికల్లో ఇంటికి పంపించడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి, మాజీ ఎంపీలుపొన్నం ప్రభాకర్, మధుయాష్కీ, వి హన్మంతరావు, మాజీ మంత్రులు సబిత ఇంద్రారెడ్డి, గీతారెడ్డి, డి శ్రీధర్‌బాబు, పొన్నాల లక్ష్మయ్య, షబ్బీర్ అలీ, ప్రసాద్‌కుమార్, మాజీ విప్ అరెపల్లి మోహన్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు చల్మెడ లక్ష్మీనరసింహారావు, వేణుగోపాల్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు నేరేళ్ల శారద, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, చీటి ఉమేష్‌రావు, కెకె మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, బాలరాజు, సత్యనారాయణ, శ్రీదేవి, రేఖ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడ్డ లారీ

● తప్పిన పెను ప్రమాదం


బావిలో పడ్డ లారీ

తంగళ్లపల్లి : సిరిసిల్ల-సిద్దిపేట రహదారి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. ఈ రహదారిలో ప్రమాదకరమైన మూల మలుపులు ఉండగా ఇప్పటికే పలు ప్రమాదాలు జరిగి మృతి చెందిన సంఘటనలు జరిగాయి. తాజాగా సోమవారం తంగళ్లపల్లి మండలం నేరెళ్ల శివారులోని రోడ్డు పక్కన వ్యవసాయ బావిలో లారీ పడిపోయింది. బావి అంచున ఉన్న చెట్టు, బండరాయిపై ఆగడంతో డ్రైవర్ క్లీనర్ బయటపడ్డారు. సంఘటన జరిగిన మూల మలుపు వద్ద రోడ్డుకు ఆనుకొని వ్యవసాయ బావి ఉన్న విషయం ఇప్పటి వరకు వెలుగు చూడలేదు. కనీసం బావి ఉన్నట్లు హెచ్చరిక బోర్డు కానీ పెన్సింగ్ కానీ లేకపోవడం గమనార్హం. సంఘటన చూసిన వారందరూ రోడ్డు పక్కనే బావి ఉండడంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ అధికారులు తక్షణమే బావిని పూడ్చేయాలని కోరుతున్నారు.

'రేవంత్‌రెడ్డిని అరెస్టు చేయడం సమంజసం కాదు'

ఇల్లంతకుంట : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిని అరెస్టు చేయడం సమంజసం కాదని, జిల్లా అధికారప్రతినిధి అన్నాడి నరేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియాను అరికట్టాలని రేవంత్ రెడ్డి హైద్రాబాద్‌లో పాదయాత్ర చేస్తుండగా అరెస్టు చేశారని, అరెస్టుల ద్వారా భయపెట్టాలని చూడటం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని, లేకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గజభీంకార్ ఎల్లోజి, తిరుపతిరెడ్డి, నర్సింహ్మారెడ్డి, రవీందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు

ఇల్లంతకుంట : ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తుల గడువును పొడగించినట్లు ఎంపీడీవో సంధ్యారాణి తెలిపారు. ప్రభుత్వం ఎస్సీ యువకుల అభివృద్ధి కోసం కార్పొరేషన్ ద్వారా ఇచ్చే రుణాల కోసం ఈనెల 15వరకు దరఖాస్తు గడువు పొడగించామని, ఆసక్తికలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ఆకుపచ్చని సిరిసిల్లగా మార్చుకుందాం..

● మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని



మొక్కలు, చెత్త బుట్టలను పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్

సిరిసిల్ల టౌన్ : మొక్కలు నాటి ఆకుపచ్చని సిరిసిల్లగా మార్చుకుందామని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన హరిత హారంలో భాగంగా సోమవారం సిరిసిల్ల పట్టణంలోని 6, 21, 26, 27, 30వ వార్డులలో చైర్‌పర్సన్ పావని, కమిషన్ రామాంజులరెడ్డి, వార్డు కౌన్సిలర్లు, ప్రజలు, విద్యార్థులు మొక్కలను నాటారు. అనంతరం వార్డుల్లోని ఇంటింటికి తిరుగుతూ మొక్కలు, చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ వాతావరణంలో రోజు రోజుకు కాలుష్యం పెరుగుతోందని కాలుష్య నివారణకు మొక్కలను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కత్తెర విజయలక్ష్మి, బూట్ల రుక్మింబాయి, గడ్డం లత, భీమవరపు రాధిక, బింగి రాంబాబు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు భీమవరం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అనవసర రాద్ధాంతం చేస్తున్న ప్రతిపక్షాలు

సిరిసిల్ల టౌన్ : తంగళ్లపల్లి మండలం నేరెళ్ల శివారులో జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని, దీనిని అధికార పక్షంపైన ప్రతిపక్ష పార్టీలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బొడ్డు రాజు అన్నారు. సోమవారం సిరిసిల్లలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గానికి అత్యధిక నిదులను మంజూరు చేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న మంత్రి కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు పనిగట్టుకొని విమర్శలు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళిత సంక్షేమానికి అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొని ముందుకెళ్తుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు పూర్ణచందర్, డింపు, రాము, శేఖర్, ఎండీ అజార్, ప్రమోద్‌లు పాల్గొన్నారు.

స్టోన్ క్రషర్ యజమానుల చేయూత

● చేయూత సేవా సంస్థకు రూ. 10 వేల విరాళం అందజేత

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా చేయూత సేవా సంస్థకు జిల్లాలోని స్టోర్ క్రషర్ యజమానుల అసోసియేషన్ రూ 10వేల విరాళాన్ని అందజేశారు. సంబంధిత చెక్కును సోమవారం జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్‌కు అసోసియేషన్ తరుపున మైనింగ్ శాఖ ఏడీ సైదుల్ అందజేశారు.

రేషన్ దుకాణాల సమ్మె తాత్కాలిక వాయిదా

సిరిసిల్ల టౌన్ : ఆగస్టు 1 నుంచి తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త రేషన్ దుకాణాల బంద్, సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు సోమవారం చౌక ధరల దుకాణముల డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డిమల్ల హన్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనం చెల్లించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 1 నుండి చౌకధరల దుకాణాల బంద్‌ను వాయిదా వేయడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్‌బాబు, రాష్ట్ర కార్యవర్గం పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేందర్, కమిషనర్ సీవీ ఆనంద్‌లతో జరిపిన చర్చల్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారని తెలిపారు. 15 రోజుల్లో ముఖ్యమంత్రి ప్రగతిభవన్‌లో డీలర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్య పరిష్కారమయ్యేలా చేస్తానని హామీ ఇవ్వడంతో నెల రోజుల పాటు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని తెలిపారు.

ప్రజావాణి వెలవెల

● శ్రావణ సోమవారం, చలో సిరిసిల్ల కార్యక్రమం ప్రధాన కారణం
● పాల్గొన్న కలెక్టర్, డీఆర్వో, ఆర్డీవో

సిరిసిల్ల రూరల్ : ప్రజలు రాకపోవడంతో సోమవారం ప్రజావాణి వెలవెలబోయింది. వచ్చిన ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ విన్నపాలను స్వీకరించారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణికి ప్రజలు ఆశించిన స్థాయిలో రాకపోవడంతో ప్రజావాణితో పాటు ఏర్పాటు చేసిన కౌంటర్లు వెలవెలబోయాయి. శ్రావణ సోమవారంతో పాటు కాంగ్రెస్ నాయకులు చేపట్టిన చలో సిరిసిల్ల కార్యక్రమ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తుండడంతో పాటు జిల్లా కలెక్టరేట్ ఎదుట పోలీసులు భారీగా పహారా కాయడంతో ప్రజలు ప్రజావాణికి రాలేకపోయారు. జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో కలెక్టర్ కృష్ణభాస్కర్, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీవో పాండురంగలు పాల్గొని ప్రజావాణికి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని అధికారులను అదేశించారు. అలాగే కలెక్టరేట్‌లో కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి ఫోన్‌కాల్స్ రాలేదు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్

● **నష్టపరిహారాన్ని చెల్లించాలి....**

మధ్య మానేరు జలాశయంలో ముంపునకు గురయ్యే ముంపు గ్రామాల్లో చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని పూర్తి స్థాయిలో చెల్లించాలని నిర్వాసితులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. తంగళ్లపల్లి మండలం చీర్లవంచ నిర్వాసితులతో పాటు వేములవాడ మండలం కోడుముంజ, రుద్రవరం నిర్వాసితులు జిల్లా కలెక్టరేట్‌కు తరలివచ్చి నష్టపరిహారం అందించిన తర్వాతనే గ్రామాలను ఖాళీ చేస్తామని నిర్వాసితులు నిర్ణయించారు.

తండాలో తాగునీటి సమస్య తీర్చండి...

వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న హీర్యానాయక్ తండాలో తాగునీటి సమస్య నెలకొందని పరిష్కరించాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రెండు బోర్లు మంజూరైన వాటిని ఆటవీ భూముల్లో వేశారని, ఈ బోర్లను తండాకు చెందిన భూక్యా గజన్‌లాల్, మాలోతు రాజు, భూక్య బావుసింగ్‌లు ప్రభుత్వ బోర్లను స్వంతానికి వాడుకోవడంతో పాటు తండాకు నీళ్లు రాకుండా చేశారని తెలిపారు. దీంతో తండాలో తాగునీటి సమస్య నెలకొందని, ప్రభుత్వ బోర్లను అక్రమంగా వాడుకుంటున్న వారిపై చర్యలు తీసుకొని తండాలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

మానాలలో ఉపాధి డబ్బులు ఇవ్వడం లేదు....

- కునుసోత్ శ్రీనివాస్, మానాల రుద్రంగి.



రుద్రంగి మండలం మానాల గ్రామంలోని ఉపాధి కూలీలకు డబ్బులు రావడం లేదు. గ్రామంలో ఉపాధి కూలీ డబ్బులు పంచేటప్ప అంజయ్య అనే వ్యక్తి ఇష్టానుసారంగా వ్యవహ రిస్తూ కూలీలకు డబ్బులు ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తున్నాడు. అతనిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశాను.

రోడ్ల విస్తరణ పనులు సక్రమంగా లేవంటూ రాస్తారోకో

గంభీరావుపేట : మండల కేంద్రం నుంచి నర్మాల వెళ్లే ఆర్‌అండ్‌బి దారిలో కొనసాగుతున్న రోడ్ల విస్తరణ పనులు సక్రమంగా జరగడం లేదంటూ సోమవారం పలువురు నాయకులు రాస్తారోకో చేపట్టారు. తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద భైఠాయించి ఆందోళన దిగారు. కామారెడ్డి, సిద్దిపేట ప్రధాన రహదారిలోపై రాస్తారోకో చేయడంతో వాహనాల రాకపోకలు స్తంభించి పోయాయి. గ్రామ పంచాయతీ తీర్మానం ప్రకారం కాకుండా రోడ్ల విస్తరణ అందుకు విరుద్దంగా జరుగుతోందని ఆరోపించారు. ఇష్టారాజ్యంగా ఒకరికి ఒక న్యాయం మరొకరి ఇంకో న్యాయంగా రోడ్ల విస్తరణ సాగుతోందని వాపోయారు. దీనిపై గ్రామ పంచాయతీ పాలక వర్గం, అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూడటంపై మండిపడ్డారు. ఒకసారి జిల్లా స్థాయి అధికారులు వచ్చి రోడ్ల విస్తరణ జరగుతున్న తీరును పరిశీలించాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ నిర్ణయించిన విధంగా రోడ్ల విస్తరణ జరగకపోవడంతో ఇరువైపులా మురికి కాలువ నిర్మాణంలో అడ్డంకులు ఏర్పడుతున్నాయని ఆరోపించారు. పలితంగా కాలనీ వాపులు, వాహన దారులు చాలా ఇబ్బందులు ఎద్కుంటున్నారని పేర్కొన్నారు. మురికి కాలువ నిర్మాణంలో జాప్యం జరుగుతుండటంతో ఇండ్ల ముందు నిలిచి పోయిన మురుగు నీటితో దుర్గంధం వెద జల్లుతోందని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు రోడ్ల విస్తరణను పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ ఆందోళనలో మండల టీడీపీ అధ్యక్షుడు రాగిశెట్టి నారాయణ, సిఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి ముద్రకోల అంజనేయులు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పత్తిస్వామి, నాయకులు పురాణం ప్రతాప్, కృష్ణమూర్తి, రవి, రాజు, మహేష్, రంజిత్, భరత్ తదితరులు ఉన్నారు.



గంభీరావుపేటలోరాస్తారోకో చేస్తున్న నాయకులు

పౌరహక్కుల దినోత్సవం

ఇల్లంతకుంట : మండలంలోని రామోజిపేటలో సోమవారం పౌరహక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరైనా కులవివక్ష పాటించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లత, ఎంపీటీసీ బొప్ప నర్సయ్య, ఆర్ఐ భూపేష్ రెడ్డిలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

సమావేశాన్ని విజయవంతం చేయాలి

ఇల్లంతకుంట: భారతీయ జనతా పార్టీ సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి దుద్దెడ రాజుగౌడ్ ఒక ప్రకటనలో కోరారు. జిల్లా కేంద్రంలోని ఏఎమ్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగే సమావేశానికి రాష్ట్రస్థాయి నాయకులు హాజరవుతున్నారని, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కులవృత్తుల అభివృద్ధితోనే రాష్ట్రం సుభిక్షం

● రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట : కులవృత్తులు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. మండలంలోని పొత్తూర్, రామోజిపేట గ్రామాల్లో సోమవారం గొర్రెల అభివృద్ధి పథకంలో భాగగా గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో రసమయి మాట్లాడుతూ ప్రజల బాగోగులు పట్టించుకోని కొంత మంది నాయకులు ప్రతి విషయాన్ని రాజకీయం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. పొత్తూర్ గ్రామానికి కాలువల ద్వారా నీటిని అందించడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా గొల్లకుర్మలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

విద్యుత్ పునరుద్ధరణ పనులు ప్రారంభం

మండల కేంద్రంలో విద్యుత్ పురుద్ధరణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యుత్ సమస్యల పరష్కారంలో సెస్‌డైరెక్టర్ రమణారెడ్డి చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రసమయి

దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు

అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు దళితుల గురించి పట్టించుకోని కాంగ్రెస్ నాయకులు నేడు మొసలి కన్నీరు కార్చుతున్నారని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రసమయి మాట్లాడుతూ నేరేళ్ళ సంఘటనపై ప్రభుత్వం విచారణ జరుపుతుందన్నారు. దీనిని కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ అయిలయ్య, జడ్పీటీసీ సిద్దం వేణు, సెస్‌డైరెక్టర్ వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుండ సరోజన ముత్తయ్య, ఉపాధ్యక్షుడు దొంతి మల్లయ్య, టీఆర్‌ఎస్ అధ్యక్షుడు గొడుగు తిరుపతి, సింగిల్‌విండో అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సంధ్యారాణి, పశువైద్యాధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఏఈ కుమారస్వామి, సర్పంచ్‌లు మామిడి సంజీవ్, లత, ఎంపీటీసీలు కొయ్యడ భాస్కర్, బొప్ప నర్సయ్య, ఉపసర్పంచ్ కూనబోయిన బాలరాజు, నాయకులు ఆకుల సత్యం, గుంటి అంజయ్య, మాధవరెడ్డి, గుండ వెంకటేశం, గడ్డం రాజిరెడ్డి, అంతగిరి భాస్కర్, ముత్యం తిరుపతిలతో పాటు వివిద గ్రామాల నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో నాయకులు

కోనరావుపేట: మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో టీఆర్ఎస్వీ నాయకులు చక్రాల వేణు ఆధ్వర్యంలో సోమవారం టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. 200 మంది విద్యార్థులకు సభ్యత్వం ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్, టీఆర్ఎస్వీ నాయకులు సతీష్‌రెడ్డి, నరేష్, రాఘవరెడ్డి, దేవయ్య, రాములు నాయక్, రమణారెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకట్ రెడ్డి, సతీష్‌గౌడ్, జీవన్‌గౌడ్, చంద్రకాంత్, రత్నాకర్‌రెడ్డి పాల్గొన్నారు

మీరాకుమార్‌కు ఘనస్వాగతం

● రాజన్న చిత్రపటాన్ని బహూకరించిన మనోహర్‌రెడ్డి ● నేరెళ్లకు భారీ ర్యాలీగా వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు

వేములవాడ టౌన్ : నేరెళ్ల ఘటన బాధితులకు సంఘీభావం తెలిపేందుకు కాంగ్రెస్ లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ సోమవారం నేరెళ్ల గ్రామానికి వెళ్లారు. ఈ సందర్భంగా కరీంనగర్ నుంచి సిరిసిల్లకు వెళ్లే ప్రధాన రహదారైన నాంపెల్లి శివారులో గల నంది కమాన్ వద్ద మీరాకుమార్‌కు వేములవాడ ఏఎంసి మాజీ చైర్మెన్ ఏనుగు మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ మీరాకుమార్‌కు మనోహర్‌రెడ్డిని పరిచయం చేశారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని మీరాకుమార్‌కు మనోహర్‌రెడ్డి అందజేశారు.

వేములవాడ మండలంలో కొడుముంజ గ్రామం ముంపుకు గురవుతుందని ఇప్పటి వరకు ఎలాంటి న



మీరాకుమార్‌కు చిత్రపటాన్ని బహూకరిస్తున్న మనోహర్‌రెడ్డి

ష్టపరిహారం అందలేదని వారం రోజుల్లో గ్రామాలను ఖాళీ చేయాలని అధికారులు నిర్వాసితులను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని కటకం మృత్యుంజయం మీరాకుమార్ దృష్టికి తీసుకెళ్లారు. కొడుముంజ సర్పంచ్ పెద్ది నవీన్‌ను పిలుపించుకుని ముంపు గ్రామాలకు చెందిన పూర్తి వివరాలు తీసుకవచ్చి తమకు ఇవ్వాలని చెప్పారు. నందికమాన్ వద్ద భారీ ఎత్తులో కాంగ్రెస్ కార్యకర్తలు గూమిగూడటంతో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. అక్కడి నుండి కార్యకర్తలు మీరా కుమార్ కాన్వాయి వెంట ర్యాలీగా నేరెళ్లకు తరలి వెళ్లారు. మీరాకుమార్‌ను కలిసిన వారిలో వేములవాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రం రాజు, నాయకులు పెద్ది నవీన్, చిలువేరి శ్రీనివాస్, మ్యాకల శ్రీనివాస్, నాగం కుమార్, ముడికె చంద్రశేఖర్, ఎలిజబెత్, రవీంధర్‌రెడ్డి, అంజిబాబు, ముత్త మహేష్, కూస రవీందర్, కోటగిరి రాజశేఖర్, సోమినేనిబాలు, పొన్నం అంజయ్య, భీమ రాజు కనుకరాజు, నాగుల విష్ణు ప్రసాద్, కూరగాయల శేఖర్, కాశ శ్రీనివాస్, ముద్రకోళ క్రాంతికుమార్, మ్యాకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి'

కోనరావుపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరిత హారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎంపీపీ సంకినేని లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని గోదాం ఆవరణలో సోమవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ, ఎస్ఐ రమేష్, ఎంపీటీసీ శోభ, నాయకులు దేవయ్య, తిరుపతి, రాఘవరెడ్డి, తిరుపతిరెడ్డి, రాములునాయక్, జీవన్‌గౌడ్, నర్సయ్య, గంగాధర్, సర్పంచ్ సుమలత, రమణారెడ్డి, సతీష్‌గౌడ్ ఉన్నారు.

'డ్రైవర్లు ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలి'

వేములవాడ టౌన్: ఆర్టీసీ డ్రైవర్లు ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలని వేములవాడ బస్సు డిపో మేనేజర్ శ్రీనాథ్ అన్నారు. తిప్పాపూర్ గ్రామంలోని ఆర్టీసీ డిపోలో సోమవారం ప్రమాదరహిత వారోత్సవాల చివరి రోజును నిర్వహించారు. మేనేజర్ శ్రీనాథ్ మాట్లాడారు. 23 సంవత్సరాలుగా ఒక్క ప్రమాదం కూడా చేయకుండా డ్రైవింగ్ చేసిన అంజిరెడ్డిని మేనేజర్ శ్రీనాథ్ సన్మానించారు. కార్యక్రమంలో కమల, సమ్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్. శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

వేములవాడ: పట్టణంలోని 13వ వార్డులోని సుబ్రహ్మణ్యంనగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగరపంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ లక్ష్మీరాజం సోమవారం భూమిపూజ చేశారు. 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 3.50 లక్షలు సీసీ రోడ్డు కోసం కేటాయించారని ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రామతీర్థపు మాధవి, సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, నాయకులు పాల్గొన్నారు.

మంచినీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

చందుర్తి : మండలంలోని మర్రిగడ్డ గ్రామంలో మహిళలు తమ కాలనీకి కొద్ది రోజుల నుంచి మంచినీరు రావడంలేదంటూ సోమ వారం ఖాళీ బిందెలతో రాస్తారోకో చేపట్టారు. గ్రామంలోని 7వ, 10వ వార్డుకు చెందిన మహిళలు మంచినీరు రావడంలేదంటూ ఖాళీ బిం దెలతో తరలివచ్చి కోరుట్ల-వేములవాడ ప్రధాన రహదారిపై రాస్తా రోకో చేపట్టారు. దీంతో రాకపోకలు స్తంభించిపోయాయి. రాస్తారోకో విషయం తెలుసుకున్న పోలీసులు ఆందోళనకారులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు. కార్యక్రమంలో ఆయా వార్డు మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిధులు మంజూరుపై హర్షం

చందుర్తి: ఎన్గల్ గ్రామంలోని గౌడ సంఘం భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందుకు గౌడ సంఘం నాయకులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. గౌడ సంఘం నాయకుడు గడ్డం గంగాధర్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణానికి 3 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే రమేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు గోవిందం, నాయకులు అంజయ్య, రాజేశం, గంగాధర్, అంజయ్య, రాములు, నారాయణ, పర్శరాములు, తిరుపతి, నారాయణ పాల్గొన్నారు.

ప్రజావాణికి ఐదు దరఖాస్తులు

రుద్రంగి: తహసీల్దార్ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణికి ఐదు దరఖాస్తులు వచ్చినట్లు తహ సీల్దార్ రమేష్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

జగ్గారావుపల్లి ఉప సర్పంచ్‌గా గడ్డం శ్యామల

బోయినపల్లి : జగ్గారావుపల్లి ఉప సర్పంచ్‌గా గడ్డం శ్యామల సోమవారం ఏకగ్రీవంగా నియమాకమైనట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో రవీందర్ తెలిపారు 5వ వార్డు సభ్యురాలు గడ్డం శ్యామలను ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంద్రటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో విద్యనభ్యసించాలి

వేములవాడ : ఏకాగ్రతతో విద్యనభ్యసిస్తే మెరుగైన ఫలితాలు లభిస్తాయని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు జక్కని రాజు అన్నారు. ఎట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఆయన వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్యవర్ధన్‌రావు, అధ్యాపకులు అంజయ్య, మహేందర్, భరత్, అశోక్, సంతోశ్, స్వప్న పాల్గొన్నారు.

నకిలీ మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

రుద్రంగి: నకిలీ మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో అనూష అన్నారు. మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను సోమవారం తనిఖీ చేశారు.మందులను,రికార్డులను పరిశీలించారు.

చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయి

కోనరావుపేట: ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని ఉపాధ్యాయ సంఘాల నాయకులు బిక్కునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌స్ పాఠశాలలోని రికార్డు అసిస్టెంట్ సుధాకర్‌రెడ్డి పదవీ విరమణ పొందగా సోమవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రఘుపతి, ఉపాధ్యాయులు జ్యోతి, వినయ శీల, అనితలు పాల్గొన్నారు.

మానువాడలో అభివృద్ధి పనులకు శ్రీకారం



పనులకు భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

బోయినపల్లి: పదేళ్ల పాటు అభివృద్ధికి నోచుకోని మానువాడ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్దమైంది. మానువాడ వద్ద నిర్మిస్తున్న మిడ్ మానేరు జలాశయ నిర్మాణంలో గ్రామానికి చెందిన 80 శాతం భూములు ముంపునకు గురయ్యాయి. దీంతో తమ గ్రామాన్ని పూర్తి స్థాయి ముంపు గ్రామంగా ప్రకటించాలని మానువాడ గ్రామస్తులు ఆందోళన కార్యక్రమాలు చేశారు. దీంతో ప్రభుత్వం గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటిస్తూ జీవో విడుదల చేసింది.

అయితే మా నువాడ ముంపు గ్రామం కావడంతో ఎలాంటి అభివృద్ధి పను లు పదేళ్ల పాటుగా చేపట్టలేదు. దీంతో గ్రామంలో అభివృద్ధి కుంటుపడింది. ఇటీవల ప్రభుత్వం మానువాడ గ్రామాన్ని య థావిధిగా ఉంచుతూ నిర్వాసితులకు మాత్రమే ప్రత్యేక ప్యాకే జీని చెల్లించేందుకు సిద్ధమైంది. పదేళ్ల పాటు గ్రామంలో అభి వృద్ది కుంటుపడడంతో గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం చేప ట్టేందుకు తొలుత మండల పరిషత్ నిధుల నుంచి 2 లక్షలను తొలుత మంజూరు కాగా ఇట్టి పనులను ఎంపీపీ సత్తినేని మాధవ్, జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామిడి శ్రీనివాస్, ఉప సర్పంచ్ సంపత్ తదితరులు ఉన్నారు.

'ఎస్‌జీఎఫ్ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి'

వేములవాడ టౌన్: ఎస్‌జీఎఫ్ క్రీడలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో సురేష్ సోమవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. వీటిని శాత్రాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అండర్ 14, 17 సంవత్సరాలలోపు క్రీడాకారులకు కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్‌కు సంబందించిన పోటీలను ఆగస్టు 2వ తేదీన బాలికలకు, 3వ తేదీన బాలురకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వి వరాలకు పీడీ హమీద్ 9133947242 నంబర్ లో సంప్రదించాలని పేర్కొన్నారు.

'నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాలి'

కోనరావుపేట: నేరెళ్ల ఘటనలోని బాధితులకు న్యాయం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చేపూరి గంగాధర్ అన్నారు. నేరెళ్ల బాధితులను కాంగ్రెస్ ఆధ్వర్యంలో పరామర్శించేందుకు వెళుతూ సోమవారం విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో నాయకులు కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, నందు గౌడ్, సదానందం, శ్రీనివాస్, లక్ష్మణ్, భూమేష్, పాల్గొన్నారు.

'రాజీనామా చేయడానికి నేను సిద్ధమే'

వేములవాడ టౌన్: కాంగ్రెస్ పార్టీ టికెట్‌తో గెలిచి టీఆర్ఎస్‌లో చేరామని కాంగ్రెస్ నాయకులు విమర్శించడం సిగ్గుచేటు అని తిప్పాపూర్ ఎంపీటీసీ అహ్మద్‌పాషా అన్నారు. తిప్పాపూర్ గ్రామంలోని హరిత హోటల్లో సోమవారం సమావేశం నిర్వహించారు. అహ్మద్ పాషా మాట్లాడుతూ రాజీనామా చేయడానికి తాను రెడీగా ఉన్నాని అన్నారు. అంతకు ముందు ఎంపీపీ రంగు వెంకటేశ్ కుడా రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నాడని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన ఎంపీపీకి కాంగ్రెస్ సపోర్ట్ చేయడం విడ్డూరం అన్నారు.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసే టీఆర్ఎస్‌లో చేరమన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

చందుర్తి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకాపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఉన్నత పాఠశాల హెచ్‌ఎం తిరుపతి మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలు వయస్సు కలిగిన చిన్నారులకు ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు రుబెల్లా టీకాలను తప్పనిసరిగా వేయించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం లక్ష్మినారాయణ, ఆరోగ్య విస్తీర్ణాధికారి జలపతి, పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా వదిలేసిన మొక్కలకు ఊపిరి

- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

బోయినపల్లి: రత్నంపేట గ్రామపంచాయతీ ఆవరణలో నిర్లక్ష్యంగా వదిలేసిన మొక్కలకు అధికారులు నీరు పట్టి సంరక్షించారు. హరితహారం కార్యక్రమంలో గ్రామంలో మొక్కలు నాటేందుకు అధికారులు మొక్కలను పంపిణీ చేశారు. అయితే వచ్చిన మొక్కలను అధికారులు పూర్తి స్థాయిలో పంపిణీ చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. ఈ విషయంపై సోమవారం ఆంధ్రజ్యోతి మినీలో 'హరితహారం నిర్వీర్యం' అనే శీర్షికన ప్రచురితమైంది. వెంటనే స్పందించిన ఇన్‌చార్జి ఎంపీడీవో గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకొని నిర్లక్ష్యంగా వదిలేసిన చెట్లను సిబ్బందితో వరుసలో పెట్టించి మొక్కలకు నీరు పోయించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చర్యలు తీసుకుంటామన్నారు.



మొక్కలను పంపిణీ చేస్తున్న అధికారులు

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

-ఆలయ ఈవో దూస రాజేశ్వర్

వేములవాడ : బెల్లం, కొబ్బరికాయలు, పూజాసామాగ్రి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం ఈవో దూస రాజేశ్వర్ అన్నారు. సోమవారం భక్తుల రద్దీ అధికంగా ఉన్న సమయంలో ఆయన ఆలయం ఆవరణలో పూజాసామాగ్రి విక్రయ కేంద్రం, బెల్లం, కొబ్బరికాయల విక్రయశాలతో పాటు లడ్డూ ప్రసాదాల కౌంటర్, ముఖ్యబుకింగ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులను ఇబ్బంది పెడితే సహించబోమని హెచ్చరించారు. ఆలయ సిబ్బంది సేవాభావంతో పనిచేయాలని సూచించారు. వ్యాపారులు అదనపు ధరలు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు. ఆలయ ఆవరణలో సౌకర్యాల లోపం, సమస్యలపై పలువురు భక్తులు ఈవోకు ఫిర్యాదు చేశారు.



బెల్లం దుకాణం తనిఖీ చేస్తున్న ఈవో రాజేశ్వర్

పునరావాసం కల్పించే వరకు పనులు సాగనివ్వొద్దని తీర్మానం

ఇల్లంతకుంట : మండలంలోని అనంతగిరి గ్రామ నిర్వాసితులకు పునరావాసం కల్పించేంతవరకు పనులు కొనసాగనివ్వమని సోమవారం గ్రామస్థులు తీర్మానించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశమై ప్రభుత్వం పరిహారం చెల్లించడంలో కాలయాపన చేస్తోందని, ఇంతవరకు ఎక్కడ పునరావాసం కల్పిస్తారో స్పష్టంగా చెప్పలేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతికొమురయ్య, ఎంపీటీసీ బాణవ్వ, ఉపసర్పంచ్ ఆంజనేయులు, మహేందర్‌రెడ్డి, కిషన్, ప్రతాపరెడ్డి, నారాయణరెడ్డి, బాలయ్య, నరేష్, ముత్యంలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ


చెక్కు అందజేస్తున్న ఎంపీపీ

సిరిసిల్ల రూరల్ : ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను సోమవారం సిరిసిల్ల ఎంపీపీ జూపెల్లి శ్రీలత శ్రీనాథ్‌రావులు పంపిణీ చేశారు. సిరిసిల్ల మండలం రగుడు గ్రామానికి చెందిన భూర నర్సయ్యకు రూ 50 వేలు, చీర్లవంచకు చెందిన ఎం రవికి రూ. 12,500 మంజూరు కాగా వాటిని మంత్రి నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు సరస్వతి, మాజీ ఎంపీపీ దడిగెల కమలాబాయి, ఎంపీటీసీలు ఆంకారపు అనిత, పడిగెల మానస, మంత్రి కల్యాణి శ్రీవర్ధన్, కోడం సంధ్యారాణి, మోర నిర్మల, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆంకారపు రవీందర్, పడిగెల రాజు, జూపెల్లి శ్రీనాథ్‌రావులు పాల్గొన్నారు.

హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలి

సిరిసిల్ల రూరల్ : గ్రామాల్లో నాటిన మొక్కలను సంరక్షించుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆటాపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. సిరిసిల్ల మండలం చిన్నబోనాల, పెద్దబోనాల గ్రామాల్లో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం అధికారి ఎడమల శ్రీధర్‌రెడ్డి, బృందం హరితహారంపై ఆటాపాటలతో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు మొక్కలు నాటడడం వల్ల వచ్చే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కుమ్మరి తిరుపతి, గుగ్గిళ్ల పర్శరాములు, గడ్డం దేవయ్య, కాయితోజ్ ప్రవీణ్, గడ్డం శ్రీనివాస్, కోడుమోజు లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లు బారి నుంచి రక్షించండి...

● నామాపూర్ గ్రామస్థుల వినతి

ముస్తాబాద్ : మండలంలోని నామాపూర్ క్రాస్ రోడ్డు వద్ద గల రైస్‌మిల్లు బారి నుంచి కాపాడాలని గ్రామస్థులు తాడెపు కొమురయ్య, దీకొండ దశరథం, డాకూరి మహేందర్, కంచర్ల రాంచంద్రంలు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. నామాపూర్ గ్రామంలో రైస్‌మిల్ల నుంచి వచ్చే దుమ్ము, ధూళి వలన ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ రమేశ్‌కు సోమవారం వినతి చేశారు.

ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడల ఎంపిక

తంగళ్లపల్లి : ఈనెల 2, 3వ తేదీలలో తంగళ్లపల్లి మండల స్థాయి ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడలకు ఎంపిక జరుగుతాయని కన్వీనర్ ఎంఈవో రాంచందర్‌రావు తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 2న బాలికలు, 3న బాలురుల ఎంపిక ఉంటుందని అన్నారు. 14 సంవత్సరాలను 17 సంవత్సరాల్లోపు వారికి కబడ్డీ, వాలీబాల్, ఖోఖోలతో పాటు అథ్లెటిక్స్ పోటీలలో సెలక్షన్స్ చేస్తామని అన్నారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులు 14 సంవత్సరాల్లోపు 6, 7, 8 తరగతుల, 17 సంవత్సరాల్లోపు 9, 10 తరగతులు చదివే వారు అర్హులని అన్నారు. ఈ క్రీడలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన ప్రతిభ కలిగిన విద్యార్థులను తీసుకరావాలని కోరారు. క్రీడల్లో పాల్గొనే ప్రతి పాఠశాల రూ. 200 ఎంట్రీ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఆవునూర్ విద్యార్థిని ఎంపిక


సహనను అభినందిస్తున్న మోయినోద్దీన్

ముస్తాబాద్ : మండలంలోని ఆవునూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైంది. అగష్టు 17, 18, 19, 20 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఆవునూర్‌కు చెందిన ముష్కం సహన(9వతరగతి)ను ఎంపిక చేశారు. సహన రాష్ట్రస్థాయిలో రాణించాలని పీఈటీ మోయినోద్దీన్, హెచ్‌ఎం రాజులు అశీర్వదించారు. ఎంపికవడంపై పలువురు సోమవారం అభినందించారు.

అభివృద్ధి పరంగా మారుతున్న సిరిసిల్ల రూపురేఖలు

● టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ● హరితహారంపై విద్యార్థుల ర్యాలీ


సిరిసిల్లలో మొక్కలు నాటుతున్న కొండూరి రవీందర్‌రావు


సిరిసిల్లలో మూత్రశాలను ప్రారంభిస్తున్న కొండూరి

సిరిసిల్ల టౌన్ : అభివృద్ధి పరంగా సిరిసిల్ల రూపురేఖలు మారుతున్నాయని టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణం వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు హరితహారంపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన భారీ ర్యాలీలో కొండూరి రవీందర్‌రావు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఇన్ఫోర్సెస్ ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్మించిన మూత్రశాలలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెట్టు తగ్గిపోతుండడంతో వాతవరణంలో పెనుమార్పులు వస్తున్నాయని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని అన్నారు. పట్టణంలోని ఐదు పాఠశాలలో ఇన్ఫోర్సెస్ ఆధ్వర్యంలో మూత్రశాలలను రూ. 50 లక్షలతో నిర్మించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. నియోజవర్గం ప్రజలు మంత్రి కేటీఆర్‌కు ప్రతి సారి ఓటు వేసి గెలుపిస్తున్నారని, ప్రజలపై ప్రేమతో వారు జీవన ప్రమాణాన్ని పెంచాలన్న ధృడ సంకల్పంతో పట్టణ, నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేనందున మరో నాలుగు అదనపు తరగతి గదులు మంజూరయ్యాయని త్వరలో పనులు కూడా ప్రారంభమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, మహిళా సంక్షేమ శాఖ రెండు జిల్లా ఆర్గనైజర్ గుగులోత్ రేణా, గ్రంథాలయం జిల్లా చైర్మన్ ఆకునూరి శంకరయ్య, కౌన్సిలర్లు కల్లూరి రేణుక, దార్ల సందీప్, యెల్లె లక్ష్మినారాయణ, రాపెల్లి లక్ష్మినారాయణ, రిక్కుమల్ల సంపత్, ఉప్పుల విఠల్‌రెడ్డి, గౌడ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ ఆనందం, టీఆర్‌ఎస్ నాయకులు శ్యాం, అగ్గిరాములు, కొండ శ్రీను, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

కావాలనే రాద్ధాంతం చేస్తున్నారు...

● ఎంపీపీ జూపెల్లి శ్రీలత


మాట్లాడుతున్న ఎంపీపీ జూపెల్లి శ్రీలత

సిరిసిల్ల రూరల్ : మంత్రి కేటీఆర్‌ను ఎదురించలేక నేరెళ్ల సంఘటనను కావాలనే రాజకీయ పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని సిరిసిల్ల ఎంపీపీ జూపెల్లి శ్రీలత అన్నారు. సిరిసిల్లలోని మంత్రి నివాసంలో సోమవారం మహిళా మండల కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు కృషి చేస్తున్నారని అన్నారు. నేరెళ్ల సంఘటనలో దళితులతో పాటు అన్ని కులాల వారు ఉన్నారని వారిని వదిలిపెట్టి కేవలం దళితులను అడ్డుపెట్టుకొని మంత్రిని నిందిస్తూ ఆరోపణలు చేయడం సరైంది కాదని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడే కేటీఆర్ నేరెళ్ల బాధితులకు అండగా ఉంటారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం చేపట్టే కార్యక్రమాలను ప్రజలు అడ్డుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మహిళా మండల అధ్యక్షురాలు సరస్వతి, మాజీ ఎంపీపీ దడిగెల కమలాబాయి, ఎంపీటీసీలు ఆంకారపు అనిత, పడిగెల మానస, మంత్రి కళ్యాణి శ్రీవర్ధన్, కోడం సంధ్యారాణి, మోర నిర్మల, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆంకారపు రవీందర్, పడిగెల రాజు, జూపెల్లి శ్రీనాథ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం


ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభిస్తున్న మల్లారెడ్డి

ఎల్లారెడ్డిపేట : మండలంలలోని నారాయణపూర్ గ్రామంలో రూ. 2.65లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను సెస్ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకే ఆయా గ్రామాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. లూస్‌లైన్‌లను గుర్తించి కొత్తగా అవసరమున్నచోట విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ నిమ్మ మల్లారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

‘రెడ్డి సంక్షేమానికి కృషి చేస్తా...’

ముస్తాబాద్ : రెడ్డిల సంక్షేమానికి కృషి చేస్తానని రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కనమేని చక్రధర్‌రెడ్డి పేర్కొన్నారు. ముస్తాబాద్‌లోని ఫంక్షన్ హాల్‌లో చక్రధర్‌రెడ్డి జిల్లా అధ్యక్షుడు అయిన క్రమంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు సందుపట్ల అంజిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. అన్ని గ్రామాల నుంచి పెద్దఎత్తున రెడ్డి సంక్షేమ సంఘప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా చక్రధర్‌రెడ్డికి శాలువాతో సత్కరించి పూలమాలలతో అభినందించారు. చక్రధర్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డిల సంక్షేమానికి, వారి అభ్యున్నతికి ఎల్లప్పుడు కృషి చేస్తానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాటుపడుతానన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సందుపట్ల అంజిరెడ్డి, నేవూరి పోచిరెడ్డి, నేవూరి వెంకట్‌రెడ్డి, మల్లారపు సంతోష్ రెడ్డి, , బొందుగుల దేవిరెడ్డి, మట్ట రాజిరెడ్డి, బాల్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, నర్సింహరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చర్లపెల్లి సుధాకర్‌రెడ్డి, కార్తిక్‌రెడ్డి , దయాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ముద్దం రాజు, అరుట్ల మహేశ్‌రెడ్డి,లింగారెడ్డి, రాజిరెడ్డి, దేవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరోజు తహసీల్దార్‌కు విరమణ సన్మానం


సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది

ఎల్లారెడ్డిపేట : తహసీల్దార్‌గా చేసింది ఒకే రోజు కానీ ఆయనకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట తహసీల్దార్‌గా కే రామస్వామి శనివారం పదవీబాధ్యతలు చేపట్టారు. సోమవారం పదవీ విరమణ చేయగా డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో వీఆర్‌వోలు ఘన సన్మానం చేసి వీడ్కోలు పలికారు. గత నాలుగు నెలలుగా తహసీల్దార్ పోస్టు ఖాళీగా ఉంది. ఇన్‌చార్జి తహసీల్దార్‌గా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలోనే సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న రామస్వామికి ఈ నెల 28న పదోన్నతి కల్పిస్తూ తహసీల్దార్‌గా నియమించగా 29న విధుల్లో చేరారు. 30 ఆదివారం సెలవు కాగా, 31న విరమణ పొందడం గమనార్హం. డిప్యూటీ తహసీల్దార్‌కు ఇంచార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నతాధికారులు మళ్లీ ఉత్తర్వులు జారీ చేశారు.

మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

● 'ఖని'లో రెండు ముఠాల అరెస్టు
● రామగుండం సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్ వెల్లడి

గోదావరిఖని: డబ్బుల ఆశతో మోసాలకు పాల్పడుతున్న రెండు ముఠాలను సోమవారం రామగుండం పోలీసు కమిషనర్ విక్రమ్‌జీత్ దుగ్గల్ అరెస్టు చూపారు. రద్దు అయిన పాతనోట్ల మార్పిడి చేయడానికి ప్రయత్నిస్తున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద రూ.35.74లక్షల పాతనోట్లతో పాటు ఒక బొలేరో వాహనాన్నిస్వాధీనం చేసుకున్నట్టు,వీటివిలువ రూ.40 లక్షల ఉంటుందన్నారు. అలాగే రూ.40 లక్షల విలువ చేసే పంచలోహ విగ్రహాల దొంగల ముఠాను కూడా అరెస్టు చూపారు.

గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్ ముఠాల అరెస్టు వివరాలను వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారంనకు చెందిన గాగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి తన బంధువు హైదరాబాద్ నివాసి అయిన చిట్టి ఉదయ్‌కుమార్‌కు ఎవరైనా పాత నోట్లు తీసుకువస్తే వాటిని మార్చి కొత్తనోట్లు ఇస్తామని చెప్పాడు. దీంతో ఉదయ్‌కుమార్ తన స్నేహితుడైన కాంత ప్రకాష్‌కు విషయం చెప్పడంతో, ప్రకాష్ చిత్తూరు జిల్లాలోని మదనెపల్లిలో ఉండే తన స్నేహితుడు చింతల హర్షవర్ధన్‌కు ఎన్‌ఆర్‌ఐ కోటా కింద పాతనోట్లు మార్పిడి చేయడానికి అవకాశం ఉందని తెలిపాడు. దీంతో హర్షవర్ధన్ తన వద్ద ఉన్న రూ.25లక్షల విలువైన పాత నోట్లను తీసుకుని హైదరాబాద్‌కు వచ్చాడు. అక్కడ ప్రకాష్ తన వద్ద ఉన్న రూ.5లక్షల విలువైన పాతనోట్లు, మరో మిత్రుడు సందీప్ తన వద్ద ఉన్న రూ.5.76లక్షలు, మొత్తం రూ.35.76లక్షల పాతనోట్లతో ఉదయ్‌కుమార్‌తో కలిసి బొలేరో వాహనంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి వచ్చారు. వీరు ఎన్‌టీపీసీలోని ఒక లాడ్జ్‌లో రూము తీసుకున్నారు. లాడ్జి వద్దకు గాగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మాదాసు రవీందర్ రావడంతో పాతనోట్లు తీసుకువచ్చిన హర్షవర్ధన్, కాంత ప్రకాష్, సందీప్, ఉదయ్‌కుమార్‌లు నోట్ల మార్పిడికి ప్రయత్నిస్తుండగా సమాచారం మేరకు రామగుండం సీఐ వాసుదేవరావు ఈ ముఠా సభ్యులను పట్టుకున్నట్టు తెలిపారు. విచారణలో పాత నోట్ల ను కమీషన్‌మీద మార్పిడి చేస్తున్నట్టు నిందితులు అంగీకరించారని వివరించారు.నిందితుల నుంచి రూ.35.76 లక్షల విలువైన పాత నోట్లు, వారు ప్రయాణించిన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.


ముఠాల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్

అదేవిధంగా గోదావరిఖనిలో పంచలోహ విగ్రహాలను అమ్మడానికి ప్రయత్నిస్తున్న ముగ్గురు ముఠా సభ్యులను వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన అన్నల్‌దాస్ విజయ్ అక్కడ ఒక ప్రైవేట్ ఫైనాన్స్‌లో పనిచేస్తున్నా డని, అతనికి గోదావరిఖనికి చెందిన ఆటో డ్రైవర్ దాసరి రామస్వామికి పరిచయస్తుడు కావడంతో విజయ్ తన వద్ద దగ్గర రూ.20లక్షల విలువ చేసే రెండు పంచలోహ బుద్ధుని విగ్రహాలు ఉన్నాయని, వాటిని అమ్మిపెట్టాలని కోరాడు.దీంతో రామస్వామి తనకు పరిచయం ఉన్న బస్టాండ్ కాలనీకి చెందిన సింగరేణి మెడికల్ అన్‌ఫిట్ ఉద్యోగికి నీలం తిరుపతికి విషయం చెప్పాడు. విగ్రహాలను అమ్మిపెడితే కమీషన్ వస్తుందని చెప్పడంతో విగ్రహాలు అమ్మేందుకు తిరుపతి అంగీకరించాడు. దీంతో విజయ్ ఒక పంచలోహ బుద్ధ విగ్రహాన్ని రామస్వామితో కలిసి నీలం తిరుపతికి ఇచ్చాడు. ఇంట్లో అమ్మకానికిసిద్ధంగా ఉన్న విషయం తెలుసుకున్న పోలీసులు తిరుపతి ఇంటి వద్ద తిరుపతితో పాటురామస్వామిని అదుపులోకి తీసుకుని విచారించడంతో పాటు హైదరాబాద్‌కు వెళ్లి విజయ్‌కుమార్‌ను అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు. ముగ్గురు నిందితుల నుంచి రెండు పురాతన పంచలోహ విగ్రహాలను స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు.వీటి విలువ రూ.40లక్షలు ఉంటాయని తెలిపారు. ఎవరైనా ఇలాంటి మోసం చేయడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నామని సీపీ హెచ్చరించారు. సమావేశంలో పెద్దపల్లి డీసీపీ కర్ర విజేందర్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు, వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ, ఎన్టీపీసీ ఎస్ఐ చంద్రకుమార్ పాల్గొన్నారు.


స్వాధీనం చేసుకున్న పాతనోట్లు, పంచలోహ విగ్రహాలు

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్: అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘట న కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లిలో చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం.. పత్తి స్వామిరెడ్డి(57)తనకున్న వ్యవసాయ భూమిలో రెండు ఎకరాల పొలం వేశాడు. వర్షాలు సరిగా లేని కారణంగా సాగునీరు అందక పొలం ఎండిపోతున్నది. వ్యవసాయసాగు, కుటుంబ అవసరాల రీత్యా స్వామిరెడ్డికి రూ.4 లక్షల వరకు అప్పు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం నీరులేక పొ లం ఎండిపోవడంతో మనస్తాపానికి గురై ఇంటికి తిరిగి వచ్చాడు. పొలం ఎండిపోవడం, అప్పులు తీరవనే మనస్తాపంతో ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన స్వామిరెడ్డి భార్య కేకలు వేయడంతో చుట్టు పక్కలవారు సుల్తానాబాద్‌కు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ధాన్య వ్యాపారి అరెస్టు

ఓదెల: రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి, వారికి మోసం చేసిన సంఘటనలో సిద్దిపేట జిల్లా వాసి పోలీసులకు పట్టుబడ్డాడు. మండలంలోని నాంసానిపల్లి, కాల్వశ్రీరాంపూర్ మండలంలోని అమాయక రైతులను మోసం చేసి పరారీలో ఉన్న పేరాల తిరుపతిరావును అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. సిద్దిపేట జిల్లా దర్గాపల్లికి చెందిన తిరుపతిరావు నాంసానిపల్లి, కాల్వశ్రీరాంపూర్ మండలంలో సుమారు రూ.65 లక్షల విలువ చేసేధాన్యాన్ని తూకం వేసుకొని తీసుకెళ్లాడు. వ్యాపారి రాకపోవడంతో మోసానికి గురైనట్లు గుర్తించిన రైతులు పోలీసులను ఆశ్రయించడంతో ధాన్య వ్యాపారి మోసం బహిర్గతమైంది. గతంలో ఇతని బావ రైతులను మోసం చేయడంతో కేసు నమోదు చేయడం జరిగిందని, ఇప్పుడు తిరుపతిరావు కూడా రైతులను నట్టేటముంచుతున్నాడని ఎస్ఐ తెలిపారు.ప్రస్తుతం నాంసానిపల్లి రైతులకు రూ.14 లక్ష లు రావాల్సి ఉందని ఎస్ఐ తెలిపారు.

పుస్తెలతాడు అపహరించిన కేసులో ఒకరికి మూడేళ్ల జైలు శిక్ష

జగిత్యాల టౌన్ : మహిళ మెడలోంచి పుస్తెల తాడును అపహరించిన కేసులో ఒకరికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ జగిత్యాల కోర్టు ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి ఎస్. మధు సోమవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. జగిత్యాల మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన చింతనూరి భీంరావు వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. భీంరావు వద్ద ఇదే గ్రామానికి చెందిన మారంపెల్లి రాజయ్య అనే వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. పని సరిగ్గా చేయకపోవడంతో రాజయ్యను భీంరావు పనిలో నుంచి తొలగించాడు.గుర్తుతెలియని వ్యక్తి భీంరావు భార్య మెడలోంచి మూడు తులాల పుస్తెల తాడును అపహరించుకుపోయాడు.బాధితులు జగిత్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు.అప్పటి ఎస్సై రామ్మూర్తి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. గుర్తు తెలియని దొంగను మారంపెల్లి రాజయ్యగా గుర్తించి కోర్టుకు హాజరుపరిచారు.

కోర్టు కానిస్టేబుల్ సాబీర్ 8 మం ది సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టారు. ఏపీపీ జ్యోతి రెడ్డి కేసు వాదించారు. వాదోపవాదనలు విన్న జడ్జి మధు నేరం ఋజువు కావడంతో ముద్దాయి మారంపెల్లి రాజయ్యకు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించారు. జరిమానా చెల్లించ ని క్రమంలో మరో రెండు నెలల జైలు శిక్ష అనుభ వించాలని తీర్పునిచ్చారు.

కబలించిన అతివేగం

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు యువకుల మృతి

బోయినపల్లి :మండలంలోని వరదవెల్లి పునరావా సకాలనీ వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరి గింది. రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొని ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందా రు.మరో యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. సిరిసిల్ల మండలం రగుడు గ్రామానికి చెందిన బూర శ్రీనివా స్(25) అనే యువకుడు రాజన్నపేటకు వెళ్తున్నాడు. వేములవాడకు చెందిన పుప్పాల నరేశ్ (20), సాయి (21), శీలం శ్రీకాంత్ లు మరో ద్విచక్ర వాహనం పై బోయినపల్లి నుంచి కొదురుపాకవైపు వస్తున్నారు. ము గ్గురు యువకులు అతివేగంగా వచ్చి శ్రీనివాస్ ప్రయా ణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈప్రమాదంలో పుప్పాలనరేశ్, సాయి, శ్రీనివా స్‌లు అక్కడికక్కడే మృతిచెందగా గాయపడిన శ్రీ కాంత్‌ను చికిత్స నిమిత్తం వేములవాడ ఆసుపత్రికి త రలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న వేములవాడ టౌన్ సీఐ, ఎస్ఐ మృతదేహాలను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.


సంఘటనా స్థలం వద్ద వివరాలు సేకరిస్తున్న పోలీసులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

- బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఉద్వేగం... ఉత్కంఠ




మీరాకుమార్‌తో తన గోడు వెల్లబోసుకుంటున్న బాధిత కుటుంబసభ్యురాలు, కరీంనగర్ జైలు వద్ద పోలీసుల బందోబస్తు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: నేరేళ్ల, జిల్లెల్ల ఘటన బాధితులకు అండగా కాంగ్రెస్ నిర్వహించిన కార్యక్రమం రెండు రోజుల పాటు ఉత్కంఠ, ఉద్వేగ పరిస్థితుల మధ్య కొనసాగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగల్లపల్లి మండలం నేరెళ్ల, జిల్లెల్ల గ్రామాల మధ్య ఇసుక లారీలను దహనం చేశారని 12 మందిపై కేసు నమోదు చేసి 8 మందిని 26 రోజుల క్రితం పోలీసులు అరెస్ట్ చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా పరిగణించాయి. సోమవారం సిరిసిల్లలో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ, బాధితులను పరామర్శించడానికి కాంగ్రెస్ నాయకులు యజాతీయ నాయకురాలు, లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను ఆహ్వానించారు. పోలీసులు బహిరంగ సభకు అనుమతి ఇవ్వకపోవడం, కాంగ్రెస్ పార్టీ సభను జరిపి తీరుతామని అనడంతో రెండు రోజులుగా ఉత్కంఠ పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసులు సిరిసిల్లలో 30 పోలీస్ యాక్ట్‌ను అమల్లోకి తెచ్చారు. కాంగ్రెస్ నాయకులు అనుమతి కోసం పెట్టుకున్న దరఖాస్తును పోలీసులు, కలెక్టర్ తిరస్కరించారు. యథావిధిగా సభ ఏర్పాటు, బాధితుల పరామర్శకు ఏర్పాట్లు చేయడాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణించారు. ఆదివారం రాత్రి లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్, పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డితోపాటు ఇతర నేతలు కరీంనగర్‌కు చేరుకున్నారు.

● భారీగా పోలీసు బలగాల మోహరింపు

దీంతో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారీ పోలీస్ బలగాలను మోహరింపజేశారు. ఆరు వందల మంది వరకు డీఎస్పీ స్థాయి నుంచి హోంగార్డుల వరకు బందోబస్తును ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నాయకులు అనుమతి కోసం కోర్టును కూడా ఆశ్రయించారు. సోమవారం కోర్టు నుంచి అనుమతి రాకపోవడంతో కరీంనగర్ నుంచి సిరిసిల్ల వరకు పోలీస్ బలగాలు బందోబస్తుగా ఉండడం ఏ క్షణమైనా మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను అరెస్ట్ చేస్తారనే ప్రచారం సాగింది. సిరిసిల్లకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి కూడా కాంగ్రెస్ నాయకులు తరలిరాగా సిరిసిల్ల జిల్లా సరిహద్దులోనే అడ్డుకోవడంతో తిరిగి వెళ్లిపోయారు.

● నిఘా నీడలో సిరిసిల్లకు పయనం...

కాంగ్రెస్ పార్టీ ఛలో సిరిసిల్ల బహిరంగ సభ నేరేళ్ల, జిల్లెల్ల బాధిత కుటుంబాల పరామర్శకు మీరాకుమార్‌తో పాటు కాంగ్రెస్ అగ్రనేతలందరూ సిరిసిల్లకు బయల్దేరారు. కాంగ్రెస్ నాయుకులు వ్యూహాత్మకంగా నేరుగా బైపాస్ రోడ్డు నుంచి తంగళ్లపల్లి మండలం నేరేళ్ల, జిలెల్ల గ్రామాలకు మీరాకుమార్ కాంగ్రెస్ అగ్రనేతలు చేరుకున్నారు. అప్పటికే గ్రామంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్‌తో పాటు సిరిసిల్ల, జగిత్యాల ఎస్పీలు, ఆరుగురు డీఎస్పీలు, 25 మంది సీఐలు 35 మంది ఎస్‌లు, 600 మంది సిబ్బంది బందోబస్తులో ఉన్నారు. సిరిసిల్ల జిల్లా సరిహద్దులోనే పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు మీరాకుమార్ కు స్వాగతం పలికారు. మీరాకుమార్‌తో పాటు పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శాసన సభాపక్ష నేత జానారెడ్డి, ఉపనేత జీవన్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి వి హన్మంత రావు, మాజీ మంత్రులు శ్రీధర్‌బాబు, సబితా ఇంద్రారెడ్డి, గీతారెడ్డి, షబ్బీర్‌అలీ, పొన్నాల లక్ష్మయ్య, సుద్దాల దేవయ్య, మాజీ విప్ ఆరెపల్లి మోహన్, మాజీ ఎంపీ మధు యాష్కీ, పొన్నం ప్రభాకర్, డీసీసీ అధ్యక్షుడు మృత్యుంజయం బాధిత కుటుంబాలను పరామర్శించారు. మీరాకుమార్ రాకతోనే టీ ఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మీరాకుమార్ బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

పర్యటన సాగిందిలా..

- 12.40 కరీంనగర్ జైల్లో బాధితులకు మీరాకుమార్, కాంగ్రెస్ నేతల పరామర్శ
- 1.30: డీసీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం
- 1.40: నేరెళ్లలో బహిరంగ సభకు అనుమతి నిరాకరిస్తూ కోర్టు ఉత్తర్వులు
- 2.30: నేరెళ్లకు పయనం
- 3:15: నేరెళ్లలో బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ, ఆర్థిక సాయం అందజేత
- 4:15: జిల్లెల్లలో బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ, ఆర్థిక సాయం అందజేత
- 5:30: హైదరాబాద్‌కు తిరుగుపయనం

● కంటతడి పెట్టిన మీరాకుమార్

ఢిల్లీ నుంచి పెద్దామె వస్తుందని తమ బాధలు వింటుందని, తమకు న్యాయం చేస్తుందని రెండు రోజులుగా బాధిత కుటుంబాలు ఎదురు చూశాయి. సోమవారం మధ్యాహ్నం మీరాకుమార్ నేరెళ్ల గ్రామ పంచాయతీ కార్యలయానికి చేరుకున్నారు. అప్పటికే లారీ ఢీకొని మృతి చెందిన భూమయ్య కుటుంబంతోపాటు పోలీస్‌లు అరెస్ట్ చేసి చిత్రహింసలకు గురై జైళ్లో ఉన్న మాజీ సర్పంచ్ పెంట బానయ్య, కోల హరీష్, గంధం గోపాల్, చేప్యాల బాలరాజు, కుంటుంబ సభ్యులు ఉన్నారు. మీరాకుమార్ రావడంతోనే ఒక్కసారిగా కన్నీటి పర్యంత మయ్యారు. పోలీసులు అర్ధరాత్రి తమ వారిని తీసుకెళ్లిన విధానాన్ని చెపుతూ కంటతడి పెట్టారు. వారిని చిత్రహింసలకు గురి చేయడమే కాకుండా తమపై బ్రోతల్ కేసులు పెడుతామని భయపెట్టారని కులం పేరుతో దూషించారని తెలిపారు. వారి బాధ విన్న మీరాకుమార్ కూడా కంట తడి పెట్టారు. అండగా ఉంటానని, అందుకే ఢిల్లీ నుంచి వచ్చానని తెలిపారు. వారిని ఓదార్చి జిల్లెల్ల గ్రామంలోని చీకోటి శ్రీనివాస్, గణేష్, బత్తుల మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి పిల్లలను చూసి మీరాకుమార్ చలించిపోయారు. చిన్నారులను దగ్గరికి తీసుకుని మంచి చదువులు అందిస్తానని, అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. లారీలు ఢీకోని మృతిచెందిన భూమయ్య, కరుణాకర్, మల్లేశం కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. మీరాకుమార్ వెంట జిల్లా అధ్యక్షుడు మృత్యుంజయం, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరేళ్ల శారద, పీసీసీ ప్రధాన కార్యదర్శులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, వేణుగోపాల్, చీటి ఉమేష్‌రావు, కెకె మహేందర్‌రెడ్డి ఉన్నారు.

● అనుమతివ్వకపోవడం శోచనీయం

- మాజీ మంత్రి దానం నాగేందర్

ఆంధ్రజ్యోతి, కరీంనగర్: నేరెళ్ల బాధితులను పరామర్శించడానికి అనుమతి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్య అవివేకమైందని మాజీ మంత్రి దానం నాగేందర్ అన్నారు. ఆయన నేరెళ్ల జైలు ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ నేరెళ్ల, జిల్లెల్ల, రాంచంద్రాపూర్ గ్రామాలకు చెందిన 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని నాలుగు రోజులపాటు గొడ్డునుబాదినట్లు బాదరని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలనసాగిస్తుందన్నారు. గతంలో జైలు సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తే అనుమతి ఇచ్చేవారని, కాని నేడు జైళ్ల శాఖ డీఐజీ జైలులో కూర్చుని అనుమతులు పరిశీలించే అవసరమేమున్నదని అన్నారు. ప్రభుత్వం విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని దానం నాగేందర్ అన్నారు.

● కరీంనగర్ జైలు వద్ద భారీ బందోబస్తు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: నేరెళ్ల ఘటనలో కరీంనగర్ జిల్లా జలైలో ఉన్న 8 మంది బాధితులను లోక్‌స మాజీ స్పీకర్ మీరాకుమార్ పరామర్శించారు. సోమవారం మద్యాహ్నం 12:40 గంటలకు ఆమె కరీంనగర్ జైలుకు చేరుకుని 8 మంది బాధితులను పరామర్శించారు. నాటి ఘటన, ఆ తరువాత జరిగిన పరిణామాలను బాధితులను అడిగి తెలసుకున్నారు. మీరాకుమర్‌తో పాటు తెలంగాణ ఇన్‌చార్జి కుంతియా, ఎస్సీసెల్ చైర్మన్ కొప్పుల రాజు, టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ నేత జానారెడ్డి, మాజీ మంత్రులు గీతారెడ్డి, షబ్బీర్ అలీ, ఏఐసిసి కార్యదర్శి వి హన్మంతరావులను రెం డు విడతలుగా ములాఖత్‌కు జైలు సూపరింటెండెంట్ ఎన్ శివకుమార్‌గౌడ్ అనుమతించారు. అనంతరం టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే సంపత్‌లు జైలు లోపలికి వెళ్ళినప్పటికీ వారిని అనుమతించలేదు. కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో జైలు వద్దకు చేరుకున్నారు. జైలు పెట్రోల్‌బంక్ వద్దనే భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాలు, నాయకులు, కార్యకర్తలు జైలు ఆవరణలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. జైలు ములాఖత్ ఉన్న వారినే ఆవరణలోకి అనుమతించాలని పోలీసు అధికారులు నిర్ణయించినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు సృష్టించమని, సహకరించాలని పొన్నం ప్రభాకర్ జైలు వద్ద విధులు నిర్వహిస్తున్న హుజురాబాద్ ఏసీపీ రవీందర్‌రెడ్డిని కోరారు. దీంతో కొందరు నాయకులను జైలు ఆవరణలోకి అనుమతించారు.

నేరెళ్ల దాడిని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తాం...

● లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: నేరెళ్లలో దళితులు, వెనుకబడిన తరగతుల వారిపై పోలీసుల దాడిని పార్లమెంట్ ఉభయసభల్లో ప్రస్తావిస్తామని, ఈ ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరిపించాలని లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ అన్నారు. పోలీసుల దెబ్బలతో తీవ్రంగా గాయపడి కరీంనగర్ జైలులో ఉన్న ఎనిమిది మంది బాధితులను ఆమె సోమవారం పరామర్శించారు. అనంతరం డీసీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల వారిని విచక్షణ రహితంగా హింసించిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయడంతోపాటు బాధితులపై ఉన్న కేసులను ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏ వర్గాలవారైతే కోరుకున్నారో వారిపైనే పోలీసులు దాడులకు పాల్పడుతున్నారని, రక్షించేవారే భక్షకులుగా మారి దాడులు చేశారని ఆమె విమర్శించారు. ఇసుక రవాణా కారణంగా ఇప్పటి వరకు తమ గ్రామంలో ఐదుగురు చనిపోయారని అక్కడి సర్పంచ్ తెలిపారని, బాధ్యులైన ఒక్కరిపై కూడా కేసు నమోదు చేయలేదన్నారు. ఇసుక మాఫియా



విలేకరులతో మాట్లాడుతున్న మీరాకుమార్

ఆగడాలు చూస్తే వారికోసమే ఈ తెలంగాణ రాష్ట్రం ఇచ్చామా అని అనిపిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుకమాఫియాను అంతంచేయాలన్నారు. జైలులో ఉన్న బాధితులను చూస్తే కన్నీరు ఆగడం లేదని, ఐదు రోజులపాటు పోలీసులు పెట్టిన హింసలతో ఒకరి కిడ్నీ చెడిపోగా ఒకరికి ఊపిరితిత్తుల ఎముక విరిగిందని, వారికి కరెంట్ షాక్‌లు ఇచ్చారని ఆమె అన్నారు. తమపై జరిగిన హింసను కోర్టులో చెబితే వారి కుటుంబ సభ్యులైన మహిళలను బ్రోతల్ కేసుల్లో ఇరికిస్తామని బెదిరించారని తెలిపారు. తెలంగాణ వస్తే మహిళలకు గౌరవం లభిస్తుందని ఆశించామని ఇప్పుడు అదే తెలంగాణలో సిగ్గుచేటైన పరిస్థితులున్నాయన్నారు. తెలంగాణలో దళితులపై దాడులు బాధించిందన్నారు. కష్టసుఖాల్లో తెలంగాణ ప్రజలు తనను గుర్తుచేసుకున్నందుకు దన్యవాదాలన్నారు.

● కేసీఆర్ బంధువుల చేతిలో ఇసుక మాఫియా..

- పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కేసీఆర్ బంధువుల చేతిలో ఇసుక మాఫియా ఉందని, పోలీసులు వారికి ప్రైవేట్ సైన్యంగా పనిచేస్తున్నారనివిమర్శించారు. డీజీపీ అనురాగ్‌శర్మ నుంచి కిందిస్థాయి అధికారి వరకు రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. తన బంధువులు ఇసుక కాంట్రాక్టుల్లో ఉన్నారా లేరా, సంతోష్ రావు నేతృత్వంలో గోల్డ్ మైన్ ఇసుక రవాణా చేస్తుందా లేదా కేసీఆర్ జవాబివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్పీ ఎవరి అండ చూసుకొని రెచ్చిపోతున్నారో, డీజీపీ, ఎస్పీ ఎవరి ఒత్తిడి వల్ల ఇసుక మాఫియాకు వత్తాసు పలుకుతున్నారో చెప్పాలని ఆయన అన్నారు. నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ పోరాడుతుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

● బాధితుల గొంతుకలమవుతాం...

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: 'నేరెళ్ల ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరపాలి. బాధితుల గొంతునవుతాం' అని లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ అన్నారు. నేరెళ్ల, జిల్లెల్లలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రి, ఎంపీలు ఎందుకూ బాధిత కుటుంబాలను పరామర్శించడానికి రాలేదని అన్నారు. బాధిత కుటుంబాల పిల్లలకు మంచి విద్యను అందిస్తామని, బాధితులకు వైద్య సేవలు అందిస్తామని అన్నారు. దళితులు పులిబిడ్డలాగా ధైర్యంగా బతకాలని, సంపదను సృష్టించే వాళ్లం మనమే అన్నారు.

● నా నేతృత్వంలోనే ఎన్నికలకు..

- టీపీసీసీ అధ్యక్షుడు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



తన నేతృత్వంలోనే 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీకి దిగుతుందని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కరీంనగర్‌లో ఆయన 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్'తో ప్రత్యేకంగా మాట్లాడారు. తన నాయకత్వంలోనే వచ్చే ఎన్నికల్లో పార్టీ ముందుకు సాగుతుందని చెప్పి టీపీసీసీ అధ్యక్ష పదవిపై జరుగుతున్న ఊహాగానాలకు తెరదించారు. తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గాల పెంపు విషయంపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వెలువడిన తర్వాత కాంగ్రెస్ కార్యాచరణను ప్రకటిస్తామని చెప్పారు. నేరెళ్ల బాధితులను లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌తోపాటు కలిసి పరామర్శించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో రైతులు, దళితులు, అనేకవర్గాలు దగా పడుతున్నారని అన్నారు.

విద్యార్థులను బాల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలి..

- జిల్లా విద్యాధికారి ధనాలకోట రాధాకిషన్



మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి రాధాకిషన్

సిరిసిల్ల టౌన్ : జిల్లాలో సమర్థులైన సైన్స్ ఉపాధ్యాయులు ఎందరో ఉన్నారని, విద్యార్థులను బాల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని జిల్లా విద్యాధికారి ధనాలకోట రాధాకిషన్ అన్నారు. సోమవారం పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమాలపై సైన్స్ విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాధాకిషన్ మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతుల ద్వారా, సమస్యల పరిష్కారానికి కృషి చేసే సామర్థ్యం పెంచుకుని తద్వారా సమాజానికి ప్రయోజనం చేకూర్చేందుకు, బాలలలో దాగి ఉన్న సృజనాత్మకతను ప్రదర్శించడానికి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ఒక ప్రత్యేక వేదికగా ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర, శాస్త్ర, సాంకేతిక మండలి ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా ఉంటుందని ప్రతిపాఠశాల నుంచి ఐదుగురు సభ్యుల గల బృందంతో ఒక ప్రాజెక్టును జిల్లా స్థాయి పోటీలకు అందించాలని అన్నారు. అక్టోబర్ 2వ వారంలో జిల్లాలో బాలల సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రతి 15 ప్రాజెక్టులకు ఒకటి చొప్పున రాష్ట్ర స్థాయికి ఎంపిక జరుగుతుందని అన్నారు. 14 సంవత్సరాల్లోపు జూనియర్ విభాగంకు గానూ, 14 నుంచి 17 సంవత్సరాల్లోపు సీనియర్ విభాగంకు గానూ పరిగణించబడుతుందని గైడ్స్ టీచర్స్ సహాయ బృందం సభ్యులతో కలిసి ప్రాజెక్టు నాయకుడిని ఎంచుకున్న ప్రాజెక్టు నివేధికను తయారు చేయాలని సూచించారు. ప్రస్తుతం సంవత్సరం ప్రాజెక్టుల రూపకల్పనకై సుస్థిరాభివృద్ధికి విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక జ్ఞానం, నూతన ఆవిష్కరణలు, దివ్యాంగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి అనే అంశాలను పరిగణలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. అక్టోబర్ 2వ వారంలో సిరిసిల్ల వేదికగా జరిగే కార్యక్రమానికి సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇన్స్పైర్‌లో జిల్లా వెనుకబడి ఉందని మెస్సేజ్‌లు వస్తున్నాయని అన్నారు. సైన్స్ ప్రయోగాలపై మీరు ఆలోచించి పిల్లలను ఆలోచించే విధంగా చేసి ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనే విధంగా చూడాలని అవసరమైతే జిల్లాలోని సైన్స్ ఫోరంతో మాట్లాడి సలహాలు, సూచనలు తీసుకోవాలని అన్నారు. ఆగస్టు 15 వరకు ఇన్స్పైర్‌లో పాల్గొనడానికి అవకాశం ఉందని అన్నారు. 'మావేశంలో జిల్లా సైన్స్ అధికారి స్వదేశ్‌కుమార్, అకాడమిక్ కో ఆర్డినే టర్ దోర్నాల భూపాల్‌రెడ్డి, ప్రజాభారతి కో ఆర్డినేటర్ నాగేశ్వర్‌రావు, జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ దామోదర్, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మీయతను పెంచే తల్లిపాలు

● నవజాత శిశువులకు ముర్రుపాలు శ్రేష్ఠం ● నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: తల్లి బిడ్డల మధ్య ఆత్మీయతను పెంచేవి తల్లిపాలు. బిడ్డకు పాలివ్వడంలో పొందే ఆత్మీయత అనురాగాలు ఎంతో గొప్పవి. తల్లి ఎంత పెద్ద రంగంలో ఉన్న తన బిడ్డకు పాలివ్వడంలోనే ఆనందాన్ని పొందుతుంది. పాలివ్వడం కోసం పరితపిస్తుంది కూడా. అంతే కాకుండా తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యాన్ని, పోషక పదార్థాలను అందిస్తుంది.

కానీ తల్లి బిడ్డల అనురాగాన్ని పెంచుతున్నామంటూ పెట్టుబడిదారులు పాల డబ్బాలతో ముందుకు వస్తున్నారు. పాల డబ్బాలతో పిల్లల ఆరోగ్యాన్ని కాకుండా తల్లి ఆప్యాయతను దూరం చేస్తున్నారు. బిడ్డ పుట్టిన తల్లి ప్రతి రోజు పావులీటర్ పాలు అదనంగా తాగితే నవజాత శిశువుకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించ వచ్చు. కానీ పెట్టుబడి దారుల ప్రకటనలతో తల్లులు గందరగోళంలో పడి ప్రతి నెల 300ల రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు నెల మొదటి వారంలో తల్లి పాల విశిష్టతను ప్రచారం చేయడానికి అంతర్జాతీయ సంస్థలు ముందుకు వచ్చాయి. డబ్ల్యూఏబిపి, డబ్ల్యూహెచ్ఓ, యూనిసెఫ్ సంస్థలతోపాటు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలను ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు జరుపుతుంది. తల్లి పాల సంస్కృతిని రక్షించడానికి తగిన ప్రోత్సాహం ఇవ్వడం కోసం ప్రతి సంవత్సరం వివిధ సందేశాల ద్వారా ప్రచారం చేస్తున్నారు. జిల్లాలో పాలిచ్చే తల్లులు 15,067 మంది వరకు ఉండగా, గర్భిణీలు 4,706 మంది ఉన్నారు. వీరికి 587 అంగన్‌వాడీ కేంద్రా ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. తల్లిపాల విశిష్టతను చాటుతున్నారు.

ముర్రుపాలు ఎంతో శ్రేష్ఠం...

నవజాత శిశువుకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ముర్రుపాలను అందించడం లేదు. ముర్రుపాలు శ్రేష్ఠం, దానికున్న ప్రత్యేకతను వివరించడం కోసం వారోత్సవాలు ఎంతో ఉపయోగ పడుతున్నాయి. తల్లి గర్భంలోంచి భాహ్య ప్రపంచంలోకి వచ్చిన నవజాతశిశువుకు గర్భంలో ఉండే సదుపాయాలు కోల్పోతారు. కానీ కర్ణుడికి సహజ కవచ కుండాలు ఉన్నాయో లేవో కానీ శిశువు శరీరం మీద ఉండే పొర మాత్రం కవచంగానే ఉంటుంది. అప్పుడే పుట్టిన బిడ్డకు రక్షణగా తల్లి నుంచి వచ్చే ముర్రు పాలు ఎంతో ఉపయోగ పడుతాయి. పసుపు వర్ణంలో నీళ్లలాగా ఉండి చిక్కగా తెలుపు, పసుపు రంగులో జిగట స్వభావంతో వస్తాయి. చాలా మంది ముర్రుపాలు తాగితే వాతం చేస్తుందని, అవి జీర్ణం కావని శిశువుకు తాగించరు. కానీ శిశువుకు అన్ని రోగాల నుంచి ముర్రుపాలు కాపాడుతాయని వైద్యులు చెబుతారు. వైద్య పరిభాషలో కొలోస్ట్రామ్ అంటారు. శిశువు జన్మించిన అరగంటకే పాలు పట్టిస్తే శ్వాస కోస జీర్ణ కోశ వ్యాధులు రాకుండా ఉపయోగ పడుతాయని వైద్యులు చెబుతారు.



బిడ్డకు పాలు ఇస్తున్న మాతృమూర్తి

తల్లిపాలు శిశువుకు రక్షణ...

తల్లిపాలు శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని ఇచ్చి రక్షణగా నిలుస్తాయి. తల్లిపాల వల్ల శిశువుకు పోషకాహార విలువలు కలిగిన ఆహారం ఎదుగుదలకు తోడ్పడుతుంది. ముర్రుపాలు వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడి మలవిసర్జన సాఫీగా ఉంటుంది. శ్వాస సంబంధ వ్యాధులు డైయేరియా రాకుండా కాపాడుతుంది. యాంటి బయాటిక్స్ శిశువు ఎదుగుదలకు జీర్ణ వ్యవస్థ సక్రమంగా పని చేసే విధంగా నిరోధక శక్తి పెరుగుతుంది. గొంతు, ఊపిరితిత్తులు, పేగులకు రక్షణ ఇస్తుంది. వైరస్, బాక్టీరియాల నుంచి రక్షణ కలుగుతుంది. ప్రొటీన్ ద్వారా శిశువుకు సులభంగా జీర్ణమై ఎక్కువగా ఆమ్లాలు కలగడం, మెదడు, కళ్లు అభివృద్ధికి తోడ్పడుతుంది. హార్మోన్లు, ఎంజైమ్‌లతో శిశువు పెరుగుదల ఉంటుంది. పోషకాహార లోపాన్ని అరికడుతుంది.

పాలు ఎలా పట్టాలి...

తల్లి శిశువుకు పాలిచ్చే సమయంలో కొన్ని జాగ్రత్తలు పాటించాలి. శిశువు శరీరం, తల నిటారుగా ఉంచాలి. రొమ్ము వైపు శిశువును ముక్కుకు ఎదురుగా చనుమొన ఉండేలాగా తిప్పాలి. మెడ, భుజాలు మాత్రమే కాక శరీరం మొత్తాన్ని ఆధారంగా కల్పించాలి.

అమ్మపాలు అమృతం లాంటివి...

- సరస్వతి, జిల్లా స్త్రీ శిశు,సంక్షేమ శాఖ అధికారి



అమ్మపాలు శిశువుకు అమృతం లాంటివి, ముర్రు పాలు శిశువుకు పట్టించాలి.... జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రా ల ద్వారా గర్భిణీలకు బాలింతలకు పోషకాహారాన్ని అందిస్తున్నాం. జిల్లాలో 4706మంది గర్భిణీలు, 3906 మంది బాలింతలు ఉన్నారు. ప్రతి రోజు ఒక పూట సంపూర్ణభోజనం, ప్రతి రోజు గుడ్డు పాలు, బాలా మృతం ప్యాకెట్లు అందిస్తున్నాం. తల్లిపాలపై విస్తృత ప్రచారాన్ని చేపట్టడానికి ఆగస్ట్ 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నాం.

జియో ట్యాగింగ్‌పై

ప్రత్యేక దృష్టి సారించాలి

● జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్

● జిల్లా అధికారులతో సమీక్ష

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : హరితహారంలో నాటిన ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేసే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నూతనం గా ఏర్పాటు చేసిన సమావేశ మందిరాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లాఅధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో ప్రభుత్వ శాఖ పరంగా నాటిన మొక్కలన్నింటికి జియో ట్యాగ్ చేయాలని అన్నారు. పాఠశాలల్లో గ్రీన్ బ్రిగేడియర్‌ను ఏర్పాటు చేయాలని డీఈవోను ఆదేశించారు. జియో ట్యాగింగ్ ప్రగతి ఆశించినంత లేనందున మండలాల వారిగా అధి కారులు దృష్టి సారించాలని సూచించారు.

జిల్లాలో హరితహారంపై సమీక్షలు నిర్వహిస్తున్న మార్పు రావడంలేదని మండలాలకు చెందిన ప్ర త్యేక అధికారులు సంబంధిత శాఖలతో సమీక్ష ని ర్వహించారని అన్నారు.ఇప్పటి వరకు సా ధించిన ప్రగతి, లక్ష్యం తదితర అంశాలపై సమీక్ష నిర్వ హించారు. గ్రామాల వారిగా హరితహారం కోసం ని ర్వహించిన నోడల్ అధికారుల పనితీరును సమీ క్షించి హరితహార ప్రగతిని వేగవంతం చేయాలని అన్నారు. క్లస్టర్‌గా విభజించి లక్ష్యాన్ని పూర్తి చేయాలని అన్నారు. అలాగే అధునీకరించిన సమావేశ మందిరాన్ని ప్రారంభించి పరిశీలించారు. వాటి బాధ్యతను ఎంపీడీవో, తహసీల్దార్, ఎస్ఐలకు అప్పగించాలని అన్నారు. ప్రతి వ్యక్తి హరితహారంలో భాగస్వాములు అయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి మండలానికి 6వేల చొప్పున మామిడి మొక్కలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 2 లక్షల మల్బర్ నీమ్ మొక్కలు వచ్చాయని అన్నారు. ప్రతి గ్రామానికి చెందిన విలేజ్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని కృష్ణభాస్కర్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు, గొర్రెల పంపిణీ, మిషన్ భగీరథ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీవో పాండురంగ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశ మందిరాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ కృష్ణభాస్కర్

కస్తూర్భా సీఆర్టీలకు కౌన్సెలింగ్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన నాలుగు కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయాలలో ఎంపికైన స్పెషల్ ఆఫీసర్లు, సీఆర్‌టీ అభ్యర్థులకు సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్‌లో జిల్లా రెవెన్యూ అధికారి శ్యాంప్రసాద్‌లాల్, డీఈవో రాధాకిషన్‌ల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారికి ఎంపిక ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఎంపికైన అభ్యర్థులు అంకిత భావంతో పని చేయాలని వారు సూచించారు. కౌన్సిలింగ్‌లో ఏసీఈ శ్రీనివాస్, ఎంఈవో రాంచందర్‌రావు, నోడల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ పరబ్రహ్మమూర్తిలతో పాటు అభ్యర్థులు పాల్గొన్నారు.



ఎంపిక పత్రాలను అందిస్తున్న డీఆర్వో

పేదింటి విద్యా కుసుమం

- నీట్‌లో 2,900 ర్యాంకు సాధించిన రమేశ్



ముస్తాబాద్ : పేదింట్లో పుట్టి పెరిగి, కులవృత్తిపైన ఆధారపడ్డ రజక కుటుంబసభ్యులైన మిరుదొడ్డి నర్సయ్య, బాలవ్వ దంపతుల కుమారుడు మిరుదొడ్డి రమేశ్ ఎంబీబీఎస్‌లో సీటు సంపాదించాడు. పదో తరగతి వరకు ముస్తాబాద్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలో , ఇంటర్ మీడియట్ నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్‌లో బైపీసీ పూర్తి చేశాడు. ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షల్లో రమేశ్ 2,900 ర్యాంకు సాధించాడు. ఈ నేపథ్యంలో కామినేని మెడికల్ సైన్సెన్‌లో మెడిసిన్ సీటు సంపాదించాడు, పేదింట్లో జన్మించి, ప్రభుత్వ పాఠ శాలలో చదివిన రమేశ్ మెడిసిన్ సీటును ముస్తాబాద్‌కు చెందిన డా క్టర్ చింతోజు శంకర్, రాజారాంలు సొంతూళ్లో సేవలను అందించడం తో వారిని ఆదర్శంగా తీసుకున్నానని, ఉపాధ్యాయులు గరిపెల్లి అశోక్ తననెంతో ప్రోత్సహించాడన్నారు.

ఆలయాల అభివృద్ధికి చర్యలు

- ప్రభుత్వ చీఫ్ విప్, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్
- ఘనంగా గండిహనుమాన్ ఆలయ కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

ఇబ్రహీంపట్నం: కనీవినీ ఎరుగని రీతిలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో దేవాలయాల అభివృద్ధి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం మండలంలోని బండ లింగాపూర్ గ్రామశివారులో గల గండిహనుమాన్ దేవాలయ నూతన అభివృద్ధి కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన హాజరయ్యారు. ముందుగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుతో కలిసి దేవాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా ఇట్టేడి భూమారెడ్డి, కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్‌లో దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి నిధులను వెచ్చిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తేలు లక్ష్మీ, సర్పంచ్ జంగ గంగస్వామి, మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి - సహదేవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కందరి లక్ష్మీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ కమీషనర్ అమరేంద్ర వర్మ, డివిజన్ పరిశీలకుడు నవీన్‌కుమార్, ఉప సర్పంచ్ జంగిటి రాజేందర్, ఎంపీటీసీ సభ్యులు కందరి ప్రతాప్‌రెడ్డి, గోపు మురళీ, అర్చకులు చక్రపాణి మాధవాచార్యులు, టీఆర్ఎస్ నాయకులు మారు సాయిరెడ్డి, దశరథరెడ్డి, రాజాగౌడ్, నేమూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

At present member nations of NATO?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
   1) England 2) India
   3) South Africa 4) Australia
2. **105^{th} Indian Science Congress 2018 to be held in**
   1) Osmania University, Hyderabad
   2) S.V.University, Tirupati
   3) University of Mysore, Mysore
   4) University of Mumbai, Mumbai
3. **Find the wrong pair?**
   1) National Voters Day : January 25
   2) National Science Day : February 28
   3) National Mathematics Day : March 22
   4) National Civil Services Day : April 21
4. **Name the largest economy in the European Union (EU)?**
   1) United Kingdom 2) France
   3) Germany 4) None of these
5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
   1) Ministry of Home Affairs
   2) Ministry of Law and Justice
   3) Ministry of Women and Child Development
   4) Ministry of Human Resource Development
6. **The United Nations declared 2017 as…..**
   1) International Year of Family Farming
   2) International Year of Soils
   3) International Year of Pulses
   4) International Year of Sustainable Tourism for Development
7. **Nobel Prizes are awarded every year in …..**
   1) 5 categories 2) 6 categories
   3) 7 categories 4) 8 categories
8. **Find the Indirect Tax?**
   1) Income Tax 2) Corporate Tax
   3) Gift Tax 4) Goods and Service Tax
9. **National Democratic Alliance (NDA) was founded in**
   1) 1998 2) 1999 3) 2000 4) None of these
10. **At present member nations of NATO?**
    1) 27 2) 28 3) 29 4) None of these
11. **Who is associated with Bachpan Bachao Andolan?**
    1) Medha Patkar 2) Anna Hazare
    3) Baba Amte 4) Kailash Satyarthi
12. **Income Tax Day observed every year in India on…..**
    1) June 29 2) July 24
    3) August 29 4) September 15
13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
    1) North Korea 2) South Korea
    3) Bolivia 4) Myanmar
14. **Who is Takehiko Nakao?**
    1) The President of New Development Bank
    2) The President of Asian Development Bank
    3) The President of World Bank
    4) The President of Asian Infrastructure Investment Bank
15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
    1) Harmanpreet Kaur 2) Poonam Raut
    3) Rajeshwari Gayakwad
    4) Mithali Raj
16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
    1) Mauritius 2) Trinidad and Tobago
    3) Jamaica 4) Panama
17. **Ram Nath Kovind, the 14^{th} President of India, assumed office on…..**
    1) 24 July 2017 2) 25 July 2017
    3) 26 July 2017 4) 27 July 2017
18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?**
    1) Veerappa Moily 2) Shashi Tharoor
    3) Ashwani Kumar 4) None of these
19. **Rahul Chaudhari is associated with which sport?**
    1) Billiards 2) Hockey
    3) Shooting 4) Kabaddi
20. **Who among the following person is NOT associated with BRICS countries?**
    1) Mauricio Macri 2) Vladimir Putin
    3) Jacob Zuma 4) Xi Jinping
21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
    1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
    2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by

FOR ALL COMPETITIVE EXAMS

defeating Stan Wawrinka (Switzerland).
    3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
    4) All of the above
22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**



    1) Amitabh Bachchan
    2) Shah Rukh Khan
    3) Priyanka Chopra 4) None of these
23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
    1) Kotak Mahindra 2) AXIS Bank
    3) HDFC Bank 4) ICICI Bank
25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
    1) Arvind Subramanian
    2) Arvind Panagariya
    3) Ajit Kumar Doval
    4) Nand Kishore Singh (N. K. Singh)
26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
    1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July
27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
    1) New Delhi 2) Mumbai
    3) Chennai 4) Hyderabad
28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
    1) Bahujan Samaj Party (BSP)
    2) Samajwadi Party (SP)
    3) Nationalist Congress Party (NCP)
    4) All India Trinamool Congress (AITC)
29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
    1) World Trade Organisation (WTO)
    2) World Economic Forum (WEF)
    3) International Monetary Fund (IMF)
    4) Organisation for Economic Co-operation and Development (OECD)
30. **Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?**
    1) FICCI 2) FIPO
    3) FSSAI 4) None of these
31. **Which of these are payment banks in India?**
    1) Airtel Payments Bank
    2) Paytm Payments Bank
    3) India Post Payments Bank
    4) All of the above
32. **Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..**
    1) New Delhi 2) Mumbai
    3) Bengaluru 4) Hyderabad
33. **What is the 'Malabar Exercise 2017'?**
    1) It is the naval exercise amongst USA, UK and India.
    2) It is the naval exercise amongst Russia, Japan and India.
    3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
    4) It is the naval exercise amongst USA, India and Japan.
34. **Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)**
    1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan
35. **Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………**
    1) WTO 2) WHO 3) ILO 4) WEF
36. **Find the correct statement?**
    1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
    2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
    3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
    4) All of the above
37. **Name the trophies/Cups which are associated with Tennis?**
    1) Davis Cup 2) Hopman Cup
    3) Fed Cup 4) All of the above
38. **The current Central Vigilance Commissioner of India?**
    1) K.K.Venugopal 2) K.V.Chowdary
    3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

		11) 4	18) 3	25) 4	32) 1
		12) 2	19)4	26) 3	33) 4
1) 1	6) 4	13) 3	20) 1	27) 4	34) 1
2) 1	7) 2	14) 2	21) 4	28) 1	35) 2
3) 3	8) 4	15) 4	22) 3	29) 3	36) 4
4) 3	9) 1	16) 4	23) 4	30) 3	37) 4
5) 3	10) 3	17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 382
పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 29 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2
అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576
ఎంపిక: రాత పరీక్ష ద్వారా
రాత పరీక్ష: సెప్టెంబరు 10న
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19
చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand
వెబ్‌సైట్: www.hindustancopper.com

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.21,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్/ డిస్కషన్ ద్వారా
పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.
దరఖాస్తు ఫీజు: 300
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18
చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307
వెబ్‌సైట్: www.becil.com

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \leq 1\ ^0F$ డి) $1^0C \geq 1\ ^0F$

7. ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2

8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటీగ్రేడ్స్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1

12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్ఛాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరిమీటర్ డి) రేడియో మైకోర మీటర్

16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^{\circ}C$ బి) $98.4^{\circ}F$ సి) $36.9^{\circ}C$ డి) ఎ, బి

19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^{\circ}C$ బి) $120^{\circ}C$ సి) $130^{\circ}C$ డి) $150^{\circ}C$

20. $10^{\circ}C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల పాస్ఫరస్ బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం

24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్

25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. నీటి విశిష్టోష్ణం --------- cal/gr°C
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) $du = dq + dw$ బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$ డి) $dw = dq + pdv$

31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) $0^{\circ}C$ బి) $32^{\circ}C$ సి) $-40^{\circ}C$ డి) $40^{\circ}F$

33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) $0^{\circ}C$ బి) $273^{\circ}C$ సి) $-273^{\circ}C$ డి) $546^{\circ}C$

34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. pv = nRT సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నౌలి డి) క్లాసియస్

43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్


49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా

50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్ఛాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

			25) సి	34) బి	43) ఎ
			26) సి	35) బి	44) బి
1) బి	9) ఎ	17) బి	27) ఎ	36) ఎ	45) బి
2) సి	10) ఎ	18) డి	28) ఎ	37) సి	46) సి
3) ఎ	11) బి	19) బి	29) సి	38) బి	47) సి
4) బి	12) సి	20) సి	30) సి	39) బి	48) బి
5) డి	13) డి	21) ఎ	31) బి	40) ఎ	49) సి
6) బి	14) ఎ	22) బి	32) సి	41) సి	50) సి
7) సి	15) సి	23) ఎ	33) సి	42) సి	
8) బి	16) సి	24) డి			

అడ్మిషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు పీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటీ: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

ఘనంగా మహాలింగార్చన..



వేములవాడ : శ్రీరాజరాజేశ్వరస్వామి వారికి సోమవారం మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం రెండో సోమవారం సందర్భంగా ఆలయ స్థానాచార్యులు గోపన్నగారి శంకరయ్య నేతృత్వంలో 11 మంది ఋత్విజులు, వేదపండితులు ఉదయం ఆరు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు శ్రీస్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఆరున్నర గంటలకు శ్రీస్వామివారి కల్యాణమంటపంలో మహాలింగార్చన నిర్వహించారు. భక్తులు పిండితో చేసి న ప్రమిదలను లింగాకారంలో అమర్చి జ్యోతులు వెలిగించారు. ఈవో దూస రాజేశ్వర్ దంపతులు, ఏఈవో ఉమారాణి, సూపరింటెండెంట్ హరిహరనాథ్, భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



మహాలింగార్చన నిర్వహిస్తున్న అర్చకులు

రాజన్న క్షేత్రం.. భక్త జనసంద్రం..

● శ్రావణమాసం సందర్భంగా భక్తులతో రద్దీగా మారిన ఆలయం




బారులు తీరిన భక్తులు



భక్తులతో సందడిగా మారిన ఆలయ ఆవరణ



కోడె మొక్కు చెల్లించుకుంటున్న భక్తులు



సందడిగా మారిన ఆలయ ప్రాంగణం



స్వామివారి నిత్యకల్యాణంలో పాల్గొన్న భక్తులు

వేములవాడ : రాజన్నా.. కరుణించు.. అంటూ వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని వేడుకున్నారు. శ్రావణమాసం రెండో సోమవారం సందర్భంగా రాజన్న క్షేత్రం భక్తులతో రద్దీగా మారింది. తమ ఇష్టదైవమైన శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకునేందుకు దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆనవాయితీ ప్రకారం ముందుగా ఆలయ కళ్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. అనంతరం ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించి ధర్మదర్శనం, శీఘ్రదర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి ప్రవేశించి శ్రీస్వామివారిని దర్శించుకుని తరించారు. సోమవారం కావడంతో ఆలయ అధికారులు లఘుదర్శనం అమలు చేశారు. ఫలితంగా క్యూలైన్లు వేగంగా సాగాయి. మరోవైపు పెద్ద సంఖ్యలో భక్తులు కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో దూస రాజేశ్వర్ నేతృత్వంలో ఏఈవోలు దేవేందర్, ఉమారాణి, హరికిషన్, సూపరింటెండెంట్లు వరి నర్సయ్య, నటరాజ్, హరిహరనాథ్, పరిశీలకులు నర్సింహమూర్తి, విద్యాసాగర్, పిఆర్‌వో చంద్రశేఖర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

రాజన్న సేవలో సునితా లక్ష్మారెడ్డి



కోడెమొక్కు చెల్లించుకుంటున్న సునీతా లక్ష్మారెడ్డి

వేములవాడ : మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు సునితా లక్ష్మారెడ్డి వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి సేవలో తరించారు. సోమవారం సాయంత్రం ఆమె శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం కోడెమొక్కు చెల్లించుకున్నారు. మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఏనుగు మనోహర్‌రెడ్డి తదితరులు ఆమె వెంట ఉన్నారు.

శివలింగానికి అభిషేకం..



శివాలయంలో సామూహిక పూజలు చేస్తున్న మహిళలు..

గంభీరావుపేట : మండల కేంద్రంలోని శ్రీ అచ్చయ్యస్వామి ఆలయంలో శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకుని శివలింగానికి అభిషేకం చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో శివాలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణ సోమవారం కావడంతో భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. భక్తి శ్రద్ధలతో మహిళలు అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు.

సాగునీటి ప్రాజెక్టులకు తుదిరూపు..

● మంత్రి హరీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే చెన్నమనేని

వేములవాడ : వేములవాడ నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులకు తుదిరూపం ఖరారైందని ఎమ్మెల్యే కార్యాలయ వర్గం వెల్లడించింది. ఈ మేరకు రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుతో వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు సోమవారం సమావేశమై పలు అంశాలపై చర్చించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కథలాపూర్, మేడిపల్లి మండలాల్లోని 46 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించిన కలిగోట సూరమ్మ రిజర్వాయర్ ద్వారా పనులు త్వరలో ప్రారంభిస్తామని, ఇందుకోసం రూ.195 కోట్లు మంజూరయి ఉన్నాయని తెలిపారు. కోనరావుపేట మండలంలో 18 వేల ఎకరాలకు సాగునీరు అందించే



మంత్రి హరీశ్‌రావుతో ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్

మల్కపేట రిజర్వాయర్ పనులు ప్రారంభానికి వీలుగా త్వరలో భూనిర్వాసితులకు పరిహారం చెల్లిస్తామన్నారు. ఇందుకోసం రూ. 540 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు.

ఎల్లంపల్లి పనులు వచ్చే మూడు మాసాలలో పూర్తి చేయడం ద్వారా కలికోట రిజర్వాయర్‌కు నీరు అందిస్తామన్నారు. వేములవాడ గుడిచెరువుకు మిడ్ మానేరు నుంచి ఎత్తిపోతల ద్వారా నీరు అందించేందుకు రూ.16.5 కోట్లతో ప్రతిపాదించిన పనుల టెండరు ప్రక్రియ త్వరలో పూర్తవుతుందని వెల్లడించారు. వీటితో పాటు మిడ్‌మానేరు ముంపు బాధితుల సమస్యలను పరిష్కరించే విషయమై మంత్రితో చర్చించినట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.